విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 31, జనవరి 2024 | 8 పేజీలు

సామాజిక మాధ్యమాల వినియోగంలో జాగ్రత్త వహించాలి

కడప సైబర్ క్రైమ్ విభాగ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్. జీవన్ రెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : సామాజిక మాధ్యమాలను అవసరం మేరకే వినియోగించాలని తెలియని యాప్ లు, సైట్ల జోలికి వెళ్ళవద్దని కడప సైబర్ క్రైమ్ విభాగ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. రాజీవ్ గాంధీ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ డెవలప్మెంట్ (ఆర్ జి ఎన్ ఐ వై డి) భారత ప్రభుత్వ యువజన, క్రీడల వ్యవహారాల మంత్రిత్వ శాఖ, యోగి వేమన విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డా.ఎన్.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో " సైబర్ సెక్యూరిటీపై యువతకు అవగాహన" కల్పించే దిశగా మాస్టర్ ట్రైనర్ల శిక్షణా కార్యక్రమంలో కడప సైబర్ క్రైమ్ విభాగం సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని లావాదేవీలు ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టం ద్వారా జరుగుతున్న నేపథ్యంలో ప్రతి సమాచారము థర్డ్ పార్టీకి వెళ్లే అవకాశం ఉందన్నారు. లోన్ యాప్లు, కాల్ సెంటర్లు,

-7లో

చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్ర అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యపడుతుందని జమ్మలమడుగు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని తలమంచిపట్నం, కోణానంతపురం గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్, రాష్ట్ర టీడీపీ నేత రమణ రెడ్డి మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి పేద మధ్యతరగతి, నిరుద్యోగులను తీవ్ర ఇబ్బంది పాలు చేశారన్నారని ఆరోపించారు. ఇంటి పన్ను, కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు,పెంచి పేదల అభివృద్ధి ని అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్టీల్ ఫ్యాక్టరీ, ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ, సోలార్ ప్రాజెక్టు మొదలైన నిర్మాణాలను అడ్డుకొని నిరుద్యోగులకు మోసం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్సీ శివనాథ్ రెడ్డి,రాష్ట్ర నేతలు రమణారెడ్డి,సూర్య పెద్దిరాజు యాదవ్, కొండయ్య యాదవ్,పెద్ద సంజీవ, లక్ష్మణ్ నాయుడు, చిన్న సంజీవ,శ్రీనివాస నాయుడు, మాజీ ఎంపిటిసి నరసింహులు, పాపిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి, దోడియం మల్లెల రవీంద్ర రెడ్డి, రెగడిపల్లె నారాయణ రెడ్డి, వద్దిరాల వేంపలాకు బాలరాజు యాదవ్, నిలకంఠ రెడ్డి,వీరేంద్ర, దినేష్, భాస్కర్, చంద్ర, నాగేంద్ర, శ్రీను,గురప్ప,వెంకట కృష్ణ,సూరి,గోపాల్ నాయక్, నాము నాయక్, చందు నాయక్ పాల్గొన్నారు.

టిడిపి, జనసేన నేతల్లో ఉత్కంఠ.!

ఎవరికి వారు నేతలతో జోరుగా మంతనాలు- తమ వర్గానికే టికెట్ కేటాయిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్న వైనం

నియోజకవర్గ వ్యాప్తంగా ద్వితీయ శ్రేణి నాయకులతో మంతనాలు - అయోమయంలో టిడిపి, జనసేన క్యాడర్

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం, జనసేన పార్టీలు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పొత్తులో భాగంగా రాజంపేట నియోజకవర్గం నుంచి జనసేన, టిడిపి పార్టీ తరపున పోటీ చేస్తున్న ఆశావాహుల్లో ఉత్కంఠ రేపుతోంది. తెలుగుదేశం, జనసేన పార్టీలు గత ఏడాది అక్టోబర్ నెలలో రాజమండ్రి జైలును కేంద్రంగా చేసుకుని జనసేన, టీడీపీ కలిసి పోటీ చేస్తామని పవన్ కళ్యాణ్ ప్రకటించిన నాటి నుంచి అభ్యర్థుల సంఖ్య చాంతాడులా పెరుగుతూ వచ్చింది. ఎవరికి వారు నియోజకవర్గంలో టికెట్ తమకే అంటూ జోరుగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర రాజకీయాలనే శాసించే అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ కేంద్రంలో జనసేన, తెలుగుదేశం పార్టీలు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పొత్తులో భాగంగా రాజంపేట నియోజకవర్గం నుంచి జనసేన, టిడిపి పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థుల్లో రోజు రోజుకు ఉత్కంఠ పెరుగుతోంది. తెలుగుదేశం, జనసేన పార్టీలు గత ఏడాది అక్టోబర్ నెలలో రాజమండ్రి జైలును కేంద్రంగా చేసుకుని జనసేన, టీడీపీ కలిసి పోటీ చేస్తామని పవన్ కళ్యాణ్ ప్రకటించిన నాటి నుంచి అభ్యర్థుల సంఖ్య చాంతాడులా పెరుగుతూ ఆశావాహులు రోజురోజుకు పెరుగుతున్నారు. నియోజక వర్గంలో జనసేన పార్టీ స్థాపించిన నాటి నుంచి టికెట్ ఆశిస్తున్న నేతలు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ పార్టీని అభివృద్ధి చేసు కుంటూ వచ్చారు. గత నాలుగేళ్లుగా ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీని మరింత ప్రతిష్ఠం చేయగా, పార్టీ కోసం అహర్నిసలు శ్రమిస్తూ, నియోజకవర్గ ప్రజలకు తనదైన శైలిలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఇటువంటి తరుణంలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నేటి వరకు తెలుగు దేశం, జనసేన పార్టీలు పొత్తులో భాగంగా ఎవరికి ఎన్ని సీట్లు కేటాయించేంది పూర్తిస్థాయిలో నిర్ధారణ కాలేదు. అదే స్థాయిలో రాజంపేట అసెంబ్లీ టిక్కెట్ జనసేనదా? టీడీపీదా? కూడా తెలియని పరిస్థితి నెలకొంది. నియోజకవర్గంలో అత్యధిక మంది కాపు, క్షత్రియ, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉండటంతో రాజంపేట నియోజక వర్గానికి కాపు, క్షత్రియ, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులే బరిలో నిలవడంతో ఆశావాహుల్లో ఉత్కంఠను రేపుతోంది. మరో కొద్ది రోజులలో పొత్తులపై స్పష్టం వచ్చే అవకాశం ఉందని, వెంటనే అభ్యర్థులను కూడా ప్రకటించే అవకాశం ఉండటంతో రాజంపేట సీటుపై పలువురు నేతలు కన్నేసి తమ తమ స్థాయిలో సీట్లు దక్కించుకునేందుకు జోరుగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తమనే గెలిపించాలని ఎవరికివారు నియోజకవర్గంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో చివరి క్షణాల్లో టిడిపి, జనసేన పొత్తులో భాగంగా రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తారో చూడాల్సిందే.!

పురపాలికలో లోపించిన సమయపాలన

తోచిన సమయంలో విధులకు- అధ్వానంగా పారిశుధ్యం- నూతన కమీషనర్ దృష్టి సారించేనా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక కార్యాలయంలో కొంతమంది ఉద్యోగులు, సిబ్బంది సమయపాలనకు తిలోదకాలిచ్చి వారికి తోచిన సమయంలో విధులకు హాజరవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రౌతు కొద్దీ గుర్రం అన్న చందంలా ఇక్కడి ఉన్నతాధికారులు మెతక వైఖరి అవలంబిస్తున్న కారణంగా పలువురు ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతుండడం చర్చకు దారితీస్తోంది. వివిధ పనులపై కార్యాలయానికి వచ్చే సందర్శకుల సంఖ్య అధికంగానే ఉంటుంది. అయితే దురదృష్టవశాత్తు అవసరమైన ఉద్యోగులు, సిబ్బంది అక్కడ కనిపించకపోవడం నిత్యకృత్యంగా మారిందని పలువురు వాపోతున్నారు. విధుల నిమిత్తం సమీపంలోని ప్రొద్దుటూరు ప్రాంతం నుండి వచ్చే యంత్రాంగం మరీ ఆలస్యంగా వస్తున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. అలాగే ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారి పరిస్థితి కూడా అలాగే ఉంది. ఉద్యోగులు, సిబ్బంది హాజరు సమయాలను పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు ఏ కారణం చేతనో ఆ దిశగా దృష్టి సారించడం లేదన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఫలితంగా చాలా మంది నామ మాత్రంగా విధులు నిర్వహిస్తూ తమ వ్యక్తిగత పనులకే సమయాన్ని వెచ్చిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవల సాక్షాత్తు మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి పురపాలికకు చెందిన ఓ ఉన్నతాధికారిని మందలిస్తూ సెలవుపై వెళ్లమని ఆదేశించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ పురపాలిక యంత్రాంగంలో పెద్ద మార్పు రాకపోవడం యర్రగుంట్ల పట్టణ ప్రజలు చేసుకున్న కర్మ కాబోలు.

నూతన కమీషనర్ దృష్టి సారించేనా: ప్రకాశం జిల్లా గిద్దలూరు పురపాలిక కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న వై.రామకృష్ణయ్యను ఎర్రగుంట్ల నగర పంచాయతీ కమీషనర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. రామకృష్ణయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇదిలా ఉండగా నూతన కమీషనర్ అయినా ఇక్కడి ఉద్యోగులు, సిబ్బంది సమయపాలన, లోపించిన పారిశుధ్యంపై ప్రధానంగా దృష్టి సారించి పుర ప్రజల మన్ననలు పొందాల్సి ఉంది. సరైన అజమాయిషీ లోపించడంతో పలువురు ఇష్టారీతిన విధులకు హాజరవుతున్నారన్న విమర్శల నేపథ్యంపై కొత్త కమీషనర్ తప్పక చర్యలకు ఉపక్రమిస్తారని ఆశిద్దాం. మరి ఆ దిశగా చర్యలు ఉంటాయో లేవో కాలమే సమాధానం చెప్పాల్సి ఉంది.

వైఎస్ఆర్ ఆసరా మహిళలకు వరం.: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటి: జగన్ ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలో జరిగిన రాయచోటి మున్సిపాలిటీ మరియు రూరల్ మండలంలవైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడత సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాదయాత్రలో అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతు న్నారన్నారు. ఎన్నికల సమయానికున్న డ్వాక్రా రుణాలను నాలుగువిడతలుగా మాఫీ చేస్తామని చెప్పి నేటికి సంపూర్ణంగా ఆ హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకున్నారన్నారు.వైఎస్ ఆర్ ఆసరా ద్వారా రాయచోటి నియోజక వర్గంలో నాలుగు విడతల్లో రూ 108,97,16,863 మాఫీ అయ్యిందన్నారు. రాయచోటి మున్సిపాలిటీ లో వైఎస్ఆర్ నాల్గవ విడత క్రింద 745 సంఘాలకు రూ 5.34 కోట్లు, రూరల్ మండలంలో 424 సంఘాలకు రూ 3,14,08, 783లబ్ధి చేకూరిందన్నారు. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ది...: జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ది పొందడం జరుగుతొందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.2.50లక్షల కోట్ల

-2లో

మహాత్మా గాంధీ సేవలు మరువలేనివి: ఎంపీపీ

విశాలాంధ్ర - చెన్నూరు : అహింస సత్యాగ్ర హాలే ఆయుధా లుగా భారతావనికి స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రసాదించిన మహా నాయకుడు జాతిపిత మహాత్మా గాంధీ అని మండల పరిషత్ అధ్యక్షుడు చీర్ల సురేష్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త విశ్వ శాంతికి సందేశాన్ని అందించి ఉప్పు సత్యాగ్రహాలు లాంటి వాటితోనే అనేక మందికి స్ఫూర్తిగా నిలిచిన మహా గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో ఆయన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ మండల కన్వీనర్ జివిన్ భాస్కర్ రెడ్డి, యువ నాయకులు రఘురామిరెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

గాంధీజీకి ఘన నివాళులు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో సభ్యులు గాంధీజీ చిత్ర పటానికి పుల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సభ్యులు పల్లె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ చేసిన కృషిని కొనియాడారు. ఆర్యవైశ్య సభ వారు మైదుకూరులో మహాత్మా గాంధీ మరియు పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాలు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో దొంతు వెంకటసుబ్బయ్య, దరిశ వరహాలు గారి సునీల్ కుమార్, ఎలిసెట్టి గురు ప్రసాద్,పల్లె వెంకటేశ్వర్లు, శంకురు రమణయ్య,చిలంకూర్ మారుతి,పబ్బతి వేణు, పేరూరు రాము,అయ్యప్ప శెట్టి, సురేంద్ర, హరినాత్ గోపాల్, కోట శివయ్య,ఇమ్మిడిసెట్టి సతీష్ ,పాలూరు చంద్ర, పాల్గొన్నారు.

ఉపాధి కల్పనకు వృత్తి విద్య ఎంతో దోహద పడుతుంది

విశాలాంధ్ర- రామాపురం: జీవితంలో ఉపాధి కల్పనకు వృత్తి విద్య ఎంతో దోహద పడుతుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ కే యం డి అఫ్రోజ్ బేగం అన్నారు. మండల పరిధిలోని ఆదర్శ పాఠశా లలో మంగళ వారం. 8. 9. 10. ఇంటర్ .మొదటి సంవత్సరం బాలికలకు బ్యూటీ అండ్ వెల్నెస్ శిక్షణలో భాగంగా లక్కిరెడ్డిపల్లి వసూల్ బ్యూటీ సెంటర్లో క్షేత్రస్థాయి శిక్షణ పై అవగాహన కల్పించారు. బ్యూటీకి సంబంధించిన ప్రొడక్ట్ ను ఏ విధంగా ఉపయోగించాలో వృత్తి విద్య ఉపాధ్యాయురాలు సురేఖ బాలికలకు అవగాహన కల్పించారు. మెహందీ ఫేస్ వాష్ మేకప్ ఎలా చేయాలి చేసి చూపించారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వృత్తి విద్య నేర్చుకోవడం వల్ల చదువుతోపాటు ఉపాధి కల్పనా మనతోపాటు ఇతరులకు జీవనోపాధి కల్పించవచ్చునన్నారు.

కుష్టు నివారణపై అవగాహన

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని నగరి గుట్ట, బాకరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మంగళవా రం కుష్టు నివారణపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయా ప్రాంతాలల్లో అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. కుష్టు నివారణ ఎలా సాధ్యమన్న అంశంపై వైద్యులు వివరించారు. స్పర్శలేని మచ్చలు తదితర అంశాలను కుష్టుగా నిర్ధారిస్తామని వారు వెల్లడించారు. ఈ అవగాహనా కార్యక్రమాలను ఫిబ్రవరి 13 తేదీ వరకు నిర్వహిస్తామని ఆ మేరకు ప్రజలు సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో వైద్యురాలు నేహా, డాక్టర్ శాంతికుమార్, డిపిఎంఓ సుబ్బారెడ్డి, ఎంపీహెచ్ఓ సతీష్‌కుమార్, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : విద్యాసంస్థల బస్సులు నడిపే డ్రైవర్లు, విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రుల కమిటీ లకు రహదారి భద్రత మరియు విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణం కల్పించుట గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప రవాణా కమిషనర్ ఈ. మీరా ప్రసాద్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, కావున విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణం అందించుటలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలుపుతూ, విద్యార్థుల సురక్షిత ప్రయాణమునకు బస్సు డ్రైవర్లు, విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రుల కమిటీలు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆంధ్రప్రదేశ్ మోటార్ నియమావళి 1969 లో నియమావళి 185 (జీ) చాలా విపులంగా పొందుపరిచారని, తప్పనిసరిగా ప్రతి విద్యా సంస్థ ఈ నియమావళి తూచా తప్పకుండా పాటించి విద్యార్థులకు సురక్షిత ప్రయాణం కల్పించాలని తెలియ పరిచారు. నియ మాలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భద్రత నియమాలు పాటించాలని, అంతేకాకుండా తల్లిదండ్రులు తమ పిల్లలు సెల్ ఫోన్ లకు బానిసలు కాకుండా చూసుకోవాలన్నారు.తదుపరి బస్సుల్లో ఏమైనా అగ్ని ప్రమాదాలు సంభవించి నప్పుడు మంటలు ఆర్పే విధానాన్ని ఫైర్ డిపార్ట్మెంట్ వారు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిప్యూటీ ఎస్ఈ మాధవి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఏడి దేవరాజ్, మోటార్ వాహనాల తనిఖీ అధికారులు ప్రసాద్ కుమారి లక్ష్మీ ప్రసన్న ట్రాన్స్ఫర్ట్ కానిస్టేబుల్స్, హెూంగార్డ్స్ , ప్రైవేట్ విద్యాసంస్థల కమిటీ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, ఫైర్ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జగన్‌ని ఇంటికి పంపించేందుకు జనం సిద్ధం: టీడీపీ

విశాలాంధ్ర - రాజంపేట: రాష్ట్రంలో అతి నీచ మైన నియంత పాలన సాగిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల వారిని సర్వనాశనం చేశా రని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు దుయ్యపట్టారు. మంగళ వారం ఆయన రాజంపేటలో మీడియాతో మాట్లాడు తూ మహిళలపై రాష్ట్రంలో రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆరోపించారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దుచేసి జైలుకు పంపించాలని జగన్ ప్రభుత్వం కోర్టుకు వెళ్లిన కేసులో ప్రభుత్వానికి సుప్రీంకోర్టు మొటిక్కాయలు వేసిందని అయినా కూడా సిగ్గు రాలేదని విమర్శిం చారు. ప్రభుత్వ నిధులతో సిద్ధం కార్యక్రమాలకి బోర్డులు వేసుకోవడం దారుణం అన్నారు. ఇప్పటికే జగన్ నియంత పాలన నచ్చక వైసిపి ఎమ్మెల్యేలు నలుగురు ఎంపీలు నలుగురు రాజీనామాలు చేశారని మరికొందరు ఎమ్మెల్యేలు ఎదురు తిరిగి బయటకు వచ్చారని ఇంకా 25 మంది ఎమ్మెల్యేలు త్వరలో బయటకు వచ్చేం దుకు క్యూ కట్టి ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని దానిని అంతమొం దిం చేందుకు వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధం తో జగన్ ఇంటికి పంపించేందుకు రాష్ట్ర ప్రజలం దరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసినందుకు రాష్ట్ర ప్రజలకు బేసరత్తు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షు దు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు ఇంకా పెద్ద ఎత్తున టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఆసరా మహిళలకు వరం

(మొదటి పేజీ తరువాయి) నిధులను వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రభుత్వం అందించిందన్నారు. అమ్మఒడికి రూ 30 వేల కోట్లు, చేయూత కు రూ 25 వేల కోట్ల నిధులను సీఎం జగన్ అందించారన్నారు. పెన్షన్ల కోసం రూ 1 లక్ష కోట్లను జగన్ ప్రభుత్వం వ్యయం చేయడం ఒక రికార్డ్ అని అన్నారు.33 లక్షల మందికి పక్కా గృహాలు ను మంజూరు చేయడం జరిగిందని,ఒక రాయచోటి నియోజక వర్గంలోనే 20 వేలకు పైగా పక్కా గృహాలు మంజూరు అయ్యాయని,93 జగనన్న కాలనీలునిర్మితమవుచున్నాయన్నారు. పట్టణ పేదల కోసం నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీ లో 6 వేల ఇళ్ళునిర్మితమవుచున్నాయన్నారు.

మెగా చెక్ అందచేత...: వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడతలో రాయచోటి మున్సిపాలిటీ లో 745 సంఘాలకు రూ 5.34 కోట్లు, రూరల్ మండలం లోని 424 సంఘాలకు రూ 3,14,08,783 మెగా చెక్ లను ప్రజా ప్రతినిధులుతో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అందచేశారు. ఆసరా సదస్సుకు మున్సిపాలిటీ లోని మరియు రూరల్ మండలంలోని అన్ని ప్రాంతాల నుంచి మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, మార్కెట్ కమిటీ చైర్మెన్ లు వండాడి వెంకటేశ్వర్లు, కర్ణపు విశ్వనాథ రెడ్డి, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, ఏపి ఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్,మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, ఎంపిడిఓ మల్ రెడ్డి,డి ఆర్ డి ఏ ఇంచార్జి పిడి సత్యనారాయణ, కౌన్సిలర్లు నాయకులు ఫయాజ్ అహమ్మద్,కొలిమి చాన్ బాష, ఆసీఫ్ అలీ ఖాన్,కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, జాకీర్, రౌనక్, గౌస్ ఖాన్,పట్టణ పార్టీ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్,బిసి సెల్ విజయభాస్కర్ , అన్నా సలీం, సాదిక్ అలీ, షబ్బీర్, ఎస్ పి ఎస్ జబీవుల్లా , గువ్వల లక్ష్మీదేవి, బుజ్జిబాబు,పట్టణ జేసీఎస్ కన్వీనర్ నవరంగ్ నిస్సార్, ఇర్ఫాన్, యూత్ అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్ ,భాస్కర్, నవాజ్ క్రిష్, నెలపాటి వెంకటేష్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్,జానం రవీంద్ర యాదవ్,పళ్లా రమేష్, జనతా బషీర్, జి ఎం డి ఇర్షాద్, కో అప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి, హజరత్ ఖాదర్ వలీ,విక్కీ దేవేంద్ర, జావీద్, అమీర్, రూరల్ మండలం ఎంపిటిసిలు,సర్పంచులు రామచంద్రా రెడ్డి, విశ్వనాథ నాయుడు, రామ్మోహన్, నాయకులు తిరుపాల్ నాయుడు, దివాన్,నాగేశ్వర రావు, నరసింహా రెడ్డి, శంకరయ్య, రఘురామిరెడ్డి, %జ%మున్సిపల్ ఆర్ ఐ మల్లికార్జున, మెప్మా అధికారులు నాగరాజు, అబ్బాస్,డి ఆర్ డి ఏ అధికారి శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం ఎస్ఐగా అనిల్‌కుమార్

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం ఎస్ఐగా అనిల్‌కుమార్ మంగళవారం బాధ్య తలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న ఎస్ఐ రోషన్ పదోన్నతిపై బదిలీపై వెళ్లడంతో అనిల్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపడమే తమ కర్తవ్య మన్నారు. చట్ట వ్యతిరేక పాల్పడే అరాచక శక్తులను ఉపేక్షించే ప్రసక్తేలేదన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో ఉన్నతాధికారుల సలహా లు, సూచనలు తీసుకుంటామన్నారు. జూదం, మట్కా, ఎర్రచందనం అక్రమ రవాణా, బెల్ట్ షాపుల నిర్వహణ తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు.

ఏపీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ ఎన్నిక

విశాలాంధ్ర- వేంపల్లె: కడప జిల్లా ప్రొద్దుటూరులో జరిగిన 5వ మహాసభలల్లో ఏపీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఏపీ బిల్డింగ్, అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసి అనుబంధ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రామాంజనేయులు, ఉపాధ్యక్షుడిగా బాలాజీ, కోశాధికారిగా ఓబులేసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు పుష్పాల సత్యనారాయణ (బుజ్జి), డిప్యూటీ సెక్రెటరీ మద్దిలేటిల అధ్వర్యంలో ఎన్నిక జరిగినట్లు రామాంజనేయులు, బాలాజీ, ఓబులేసులు ఈ సందర్భంగా వెల్లడించారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శిగా లింగన్న, డిప్యూటీ సెక్రటరీగా చిన్న ఓబన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా శ్రీరాములు (మైదుకూరు), జిల్లా సంయుక్త అధ్యక్షులు ఓబులేసు ఉపాధ్యక్షులుగా రమేష్, సహాయ కార్యదర్శిగా ఈశ్వరయ్య, కోశాధికారిగా నాగేశ్వరరావులు ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

టీడీపీని ఆదరించండి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పెద్దనపాడు గ్రామంలో మంగళవారం బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి తల్లి సరస్వతమ్మ స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి మినీ మేనిఫెస్టోలోని పథకాలపై వివరించారు. జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేయడం ద్వారా ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును, ఎమ్మెల్యేగా తన కొడుకు భూపేష్‌రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు. తెదేపా విజయంతో ప్రజలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందని ఆమె వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డితో పాటు శ్రీనివాసులు రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, నిత్యవర్ధన్ రెడ్డి, మహేష్‌రెడ్డి, రమణయ్య, బాలగంగిరెడ్డి, రమణారెడ్డి, రాముడు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నోటిఫికేషన్‌లో మాకు అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు నోటి ఫికేషన్ ఇచ్చారని ఉర్దూ లెక్చరర్లకు కూడా అవకాశం కల్పించాలంటూ మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్‌బాషా దృష్టికి తీసుకెళ్లిన రూట లెక్చరర్స్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వసివుల్ల బక్తియారి సాహ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలలోని అధ్యాపక పోస్టులు భర్తీకి ఏపిపిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర ఉన్నతాధికారులు ఉర్దూ అధ్యాపకల పోస్టులను పూర్తిగ మరిచిపోయారని ఒక్కటి కూడా ఉర్దూ డిగ్రీ లెక్చరర్ పోస్టు చూపకపోవడం చాలా అన్యాయమని రూట లెక్చరర్స్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వసివుల్ల బక్తియారి సాహెబ్ మంగళవారం ఉదయం కడప నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్‌బాషా కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వసివుల్ల బక్తియారి సాహెబ్ మాట్లాడుతూ రాష్ట్ర రెండో అధికార భాషా ఉర్దూ నిర్లక్ష్యానికి గురికాకుండా చూడాలని కోరారు. వెంటనే స్పందించిన ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్ళి ,ఏపిపిఎస్సీ నోటిఫికేషన్ లో ఉర్దూ అధ్యాపక పోస్టుల చేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రూట రాష్ట్ర సమన్వయకర్త ముహమ్మద్ అయ్యూబ్, రాష్ట్ర అకడమిక్ వింగ్ కన్వీనర్ షహబుద్దిన్ షేక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా బలంతో మళ్ళీ సీఎం జగనే

విశాలాంధ్ర - మైలవరం : ప్రజా బలంతో రానున్న ఎన్నికలలో మళ్ళీ సీఎం గా జగన్ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎంపిపి చెరెడ్డి సావిత్రి అన్నారు. మంగళవారం ఉదయం మండల కేంద్రమైన మైలవరం లో డ్వాక్రా మహిళలకు ఆసరా పథకం లో చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపిపి సావిత్రి మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రములో లేని విధంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు ఇంటింటికి అందిస్తున్న ఘనత ఒక్క సీఎం జగన్ కె చెందుతుందని తెలిపారు. ఇప్పటికీ కూడా ఎవరికైన పథకాలు రాకుంటే వారు కూడా ఆయా గ్రామ సచివాలయం లో దరఖాస్తు చేసుకోవాలని లేదంటే మండల అధ్యక్షురాలి కార్యలయంలో సంప్రదించాలని సూచించారు. మండలంలోని 562 డ్వాక్రా గ్రూపులోని మహిళలకు నాలుగు కోట్ల అరవై ఆరు లక్షల రూపాయల చెక్కును ఎంపిపి, ఎమ్మెల్యే, జడ్పీటీసీ పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో మండల అభివృద్ధి అధికారి శాంషాద్ భాను, ఏపీయం శ్రీహరి, జడ్పీటీసీ మహాలక్ష్మి, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర రెడ్డి,చిన్నకొమెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గొల్లపల్లి హుస్సేన్ రెడ్డి, మరియు పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

5నుంచి డ్రైవింగ్‌పై ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని ఇస్తా ఆవరణంలో వచ్చే నెల 5వ తేదీ నుంచి డ్రైవింగ్‌పై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ముంబైకి చెంది డిబి స్కిల్స్, ఐడియాస్ స్కిల్స్ సౌజన్యంతో ఈ శిక్షణ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 40సంవత్సరాలు వయసులోపు యువతీ, యువకులకు సుమారు 120రోజుల పాటు జర్మనీభాషలో శిక్షణ ఇచ్చి అనంతరం జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. శిక్షణ సమయంలో భోజన వసతి కల్పిస్తామన్నారు. ఈ శిక్షణకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల వారు అర్హులన్నారు. హెవీ లైసెన్సుతో పాటు మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. ఆసక్తిగల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని 9966509364 సెల్ నంబర్లను సంప్రదించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో శిక్షణ శిబిరం జనరల్ మేనేజరు బాలగురప్ప తదితరులు పాల్గొన్నారు.

బైండోవర్ కేసుల నమోదుపై విచారణ జరిపించాలి

కలెక్టర్‌కు ఎమ్మెల్సీ రాం గోపాల్ రెడ్డి వినతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జిల్లాలో ఎన్నికల దృశ్య పోలీసులు నమోదు చేసిన బైండోవర్ కేసులపై విచారణ జరిపించాలని, కలెక్టరేట్లో మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి అయినా కలెక్టర్ విజయరామ రాజును మంగళవారం టిడిపి ఎమ్మెల్సీ రాం గోపాల్ రెడ్డి కలిసి వినతి ద్వారా కోరారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీలో రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనుండడంతో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికలకు విఘాతం కలిగించే వారిపై బైండోవర్ కేసుల నమోదుకు ఆదేశించిందన్నారు. అయితే పోలీసులు మాత్రం అధికార పార్టీ నాయకులకు లొంగి, ప్రతిపక్ష పార్టీ నాయకులపై, కార్యకర్తలపై అక్రమ బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారని చెప్పారు. పోలీసులు సెక్షన్ 107 సి ఆర్ పి సి నమోదు చేయాలంటే గతంలో ఓటర్లను భయభ్రాం తులకు గురిచేసిన వారిని పై మండల తాసిల్దార్ కు వారి వివరాలను నివేదించాలన్నారు. పోలీసులు మాత్రం అటువంటి నియమ, నిబంధనలు పాటించకుండా, అధికారం చేతుల్లోకి తీసుకొని ఇష్టానుసారంగా బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. దౌర్జన్యం, దాడు లు చేసేది అధికార పార్టీ నాయకులే అన్నారు. శాంతి, భద్రతలకు విఘాతం కలిగిస్తారో, వారు ఏ పార్టీకి చెందిన వారైనా వారిపై బైండోవర్ కేసు నమోదు చేయాలని, కోడి పందెం రాయుళ్లకు, తాగుబోతులకు ఎన్నికలకు ఏమి సంబంధం ఉంటుందని, ఆయన బైండోవర్ కేసులపై ప్రశ్నించారు. పులివెందుల అభివృద్ధికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసిన అభివృద్ధి కనపడలేదన్నారు. 214 కిలోమీటర్ల రోడ్డు ఏర్పాటుకు కేంద్రం నుండి నిధులు వచ్చాయన్నారు. చెక్ డ్యాములు పూర్తి కాలేదన్నారు. ఎంతమందికి గన్మెన్లు కేటాయించారని, ఎంతమందికి తుపాకీ లైసెన్స్ లు ఇచ్చారని, సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం ఇవ్వాలని అడిగిన ఇంతవరకు తనకు సమాచారం ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మీడియా కోఆర్డినేటర్ చెప్పలి జనార్ధన్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో టీడీపీ జెండా ఎగురవేస్తాం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ చేపట్టిన బాబు ష్యూరిటీ భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరా జుల రెడ్డి పట్టణంలోని పెన్నానగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమం చేపట్టిన మాజీ ఎమ్మెల్యేకు పెన్నానగర్‌లో ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మేనిఫెస్టోను ఇంటింటా ప్రచారం చేసి ప్రజలకు వివరించారు. ఈ సంధర్భం గా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం కింద 18సంవత్సరాలు నిండిన స్త్రీలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 అందచేస్తామని, అలాగే తల్లికి వందనం పథకం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు అం దిస్తామన్నారు. అదేవిధంగా దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్స రానికి మూడు సిలిండర్లు ఉచితం గా అందిస్తామని పేర్కొన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం ఉచితంగా టికెట్‌లేని ప్రయాణం అని, అలాగే నిరుద్యోగులకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు అందిస్తామని చంద్రబాబు పేర్కొన్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, తేదేపా పార్లమెంట్ సెక్రటరీ సిద్దారెడ్డి నాగమునిరెడ్డి, మాజీ సర్పంచ్ సాంబశివుడు, మాజీ ఎంపీటీసీ షామీర్, గఫార్, బేపారి గౌస్‌బాష, ఆరీఫ్, అల్తాఫ్, మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు, పాములేటితో పాటు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కళ్యాణ మండపానికి రూ.1.65 కోటి విలువైన స్థలం వితరణ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణం లోని నాయి బ్రాహ్మణుల కళ్యాణమండపానికి కోటి 65లక్షలు తన సొంత నిధులతో కొనుగోలు చేసిన స్థలాన్ని ఎమ్మెల్యే రామచల్లు శివప్రసాద్‌రెడ్డి వితరణగా అందించారు. మంగళవారం చెన్నమరాజు పల్లె రోడ్డులో 33సెంట్ల స్థలాన్ని కోటి 65లక్షలు రూపాయలు వెచ్చించి స్థలం కొనుగోలు చేసిన స్థలం పత్రాలను నాయిబ్రాహ్మణుల సంఘం సభ్యులకు అందించారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ 1996 నుండి కౌన్సిలర్‌గా ఉన్న నాకు అంచెలంచెలుగా ఎదిగేందుకు కృషి చేసిన ప్రొద్దుటూరు ప్రజల రుణం తీర్చుకోలేనిది అన్నారు. నాకు ఈ పదవి, హోదా మీరు పెట్టిన బిక్ష అన్నారు. అలాంటి ప్రొద్దుటూరు ప్రజల రుణం తీర్చుకోలేనిది అన్నారు. టీటీడీ బోర్డు మెంబర్ సిద్దవటం యానాద య్య మాట్లాడుతూ ప్రొద్దుటూరు లో నాయి బ్రాహ్మణ సం ఘం కళ్యాణమండపం ఏర్పాటుకు 33సెంట్ల స్థలం తన సొంద నిధులతో కొనుగోలు చేసి ఇచ్చిన ఎమ్మెల్యే రుణం ఏమి ఇచ్చిన తీర్చుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు కిషోర్, కర్ణా, సంజీవ, కృష్ణ నరసింహా, మస్తాన్, సుధాకర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మునికి ఘన నివాళులు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలో మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా టిడిపి, జనసేన నాయకులు నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని కూడలి వద్ద మహాత్మా చిత్రపటానికి పూలమాలలు వేసి మౌనం పాటించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావులను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా పార్లమెంటరీ వాణిజ్యవి భాగం అధికార ప్రతినిధి దామోదర్ నాయుడు, జనసేన నాయకులు రామ శ్రీనివాస్, టిడిపి గ్రామ అధ్యక్షుడు సుబ్బారామ్, మాజీ గ్రామ అధ్యక్షుడు చెన్నం శెట్టి వెంకటరమణ, టిడిపి నాయకులు దళిత నాయకులు వీరనాగయ్య, మహాదేవ పాల్గొన్నారు.

మహాత్ముడికి ఘన నివాళి

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం టీడీపీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి బిటెక్ రవి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్ముడికి చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. మహాత్ముడి సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డులో: స్థానిక వ్యవసాయ

మార్కెట్‌యార్డు కార్యాలయంలో మంగళవారం జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళులు అర్పించారు. మహాత్ముడి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం భారతదేశానికి మహాత్ముడు చేసిన త్యాగాలనను మార్కెట్‌యార్డు చిన్నప్ప వివరించారు. మహాత్ముడి అడుగుజాడల్లో పయనించి దేశ సమగ్రాభివృద్ధికి తోడ్పాటు అందించాలని చిన్నప్ప కోరారు.

అనాధ శవానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని మల్లెపల్లె పంచాయతీలోని ఎద్దులాయపల్లె గ్రామ సమీపంలో శివాలయం గుడి పక్కన అనాధ శవం అయిన వారు లేక భిక్షాటన చేసుకుంటూ జీవించే సుబ్బారెడ్డి(80) అనే అనాధకు వివేకానంద ఫౌండేషన్ సంస్థ సభ్యులు అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. పులివెందుల ప్రాంతానికి చెందిన సుబ్బారెడ్డి గత కొన్నేళ్లుగా వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ భిక్షాటన చేసుకుంటే జీవించేవాడు. రెండు రోజుల క్రితం మండల పరిధిలోని ఎద్దులాయపల్లె గ్రామ శివారులో ఉన్న శివాలయానికి చేరుకున్నాడు. సోమవారం రాత్రి అనారోగ్యంతో మరణించాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మంగళవారం శవాన్ని పంచనామా చేసిన పోలీసులు వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామ కృష్ణారెడ్డికి అప్పగించారు. ఆ అనాధకు అదే గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించడానికి అవకాశం లేకపోవడంతో తమ సంస్థ వైకుంఠ రథంలో కాశినాయన మండలంలోని ఓబుళాపురం సమీపంలో ఉన్న వివేకానంద సేవాశ్రమం దగ్గరకు తీసుకువెల్లి సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు టి.వెంకట సురేష్, సుంకె వెంకటేశ్వర్లు, చిన్ని సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నరకయాతన ఇంకెన్నాళ్లు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో అధ్వానంగా మారిన రహదారులను చూసి ఈ నరక యాతన ఇంకెన్నాళ్లని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేంపల్లె పంచాయతీతో పాటు గ్రామీణ ప్రాంతాలల్లో కూడా సరైన రహదారులు లేక ఇక్కట్లు పడుతున్నారన్నారు. రూ.56కోట్లతో రోడ్ల విస్తరణ, అలాగే మరో రూ.96 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టారన్నారు. అధికారుల నిర్లక్ష్యంగా కారణంగా విస్తరణ పనులల్లో జాప్యం జరుగుతోందన్నారు.ఒక ప్రణాళిక అంటూ లేకుండా పనులు చేపట్టడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా పనులు వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. లేదంటే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సుష్మ, చంద్ర, మహేష్‌రెడ్డి, గంగాధర్, ఆకాష్ పాల్గొన్నారు.

అధికార పార్టీని గద్దె దింపాలి: టీడీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలపై భారం మోపుతూ సంక్షేమ పథకాలతో ప్రజలపై భారం మోపారని, ఇచ్చింది కొంత దాచింది మరెంతో తెలియదని అధికార పార్టీని రాబోయే ఎన్నికలలో గద్దె దింపాలని మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీలో చీకటివారిపల్లె, బాలాజి పల్లె, గొల్లపల్లె గ్రామాలలో భారీగా వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి హాజరై వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. టీడీపీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు మాట్లా డుతూ పుట్టా సుధాకర్ యాదవ్ తన సొంత మండ లాన్ని అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఆయన ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షు లు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, నియోజికవర్గ జనసేన పార్టీ పందిటి మల్హోత్ర, మాజీ మండల అధ్యక్షులు మాలె పాటి సుబ్బారావు, వెంకటేశ్వర్లు నాయుడు, నల్లి ఓబ య్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నద్ధం కండి

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పది పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం కావాలని రచయిత ఎస్సీ గఫార్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఎస్. దాదాపీర్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం పోరుమామిళ్లలోని ఓఎల్ఎఫ్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఆరోగ్య రాణి అధ్యక్షతన పది పబ్లిక్ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునన్నారు. విద్యార్థులు బృంద చర్చలలో పాల్గొని పాఠ్యాంశాలపై చర్చించుకుంటే విషయం చాలా కాలం జ్ఞాపకం ఉంటుందన్నారు. పరీక్షలలో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆకాంక్షలు నెరవేర్చాలన్నారు. హెచ్ఎం ఆరోగ్యరాణి మాట్లాడుతూ ఏకాగ్రతతో చదివి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు సిస్టర్ విజయరాణి, జాని, ఇందిర, మల్లిక, సరళ, కావేరి పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ లేప్రసి డే

విశాలాంధ్ర -కడప : కడప నగర శివారులోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ రిమ్స్‌లో మంగళవారం ప్రపంచ లెప్రసీ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రిమ్స్‌లోని చర్మ (స్కిన్) వ్యాధుల విభాగంలోని విభాగాధిపతి ప్రొఫెస్సార్ డాక్టర్ పెంచలయ్య, అసోసియేట్ ప్రొఫెస్సార్ డాక్టర్ సి.సుభాషిణి, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు డాక్టర్ కె.నరోత్తంరెడ్డి, డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారందరు మాట్లాడుతూ మానవాళికి తెలిసిన పురాతన వ్యాధులలో కుష్టు వ్యాధి ఒకటి. కుష్టు వ్యాధి వంశపారంపర్య వ్యాధి అని ఆ సమయంలో ఉన్న భావనను తొలగించిన నార్వేజియన్ వైద్యుడు గెర్హార్డ్ హెన్రిక్ అర్మేర్ హాన్సెన్ పేరు మీద దీనిని హాన్సెన్ వ్యాధి అని కూడా పిలుస్తారు. వ్యాధికి బదులుగా బ్యాక్టీరియా కారణమని అతను చూపించాడు. వేల సంవత్సరాలుగా, కుష్టు వ్యాధితో బాధపడుతున్న వ్యక్తులు కళంకం కలిగి ఉన్నారు మరియు సమాజం యొక్క అత్యంత అంచులలో ఉన్నట్లు పరిగణించ బడ్డారు. ప్రపంచ కుష్టు వ్యాధి దినోత్సవం యొక్క లక్ష్యం ఈ వైఖరిని మార్చడం మరియు కుష్టు వ్యాధిని ఇప్పుడు సులభంగా నివారించవచ్చు మరియు నయం చేయవచ్చు అనే వాస్తవం గురించి ప్రజల్లో అవగాహన పెంచడం. జనవరి 30, 1948న భారత స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా గాంధీ హత్యకు గురైన వార్షికోత్సవం సందర్భంగా ప్రపంచ కుష్టు వ్యాధి దినోత్సవం తేదీని ఎంచుకున్నారు. మహాత్మా గాంధీ తన జీవితకాలంలో కుష్టు వ్యాధితో బాధపడుతున్న ప్రజల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని పేర్కొన్నారు.గాంధీ చిత్ర పటానికి క్యాండిల్ వెలిగించి పుష్పాంజలి ఘటించారు. పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్మ వ్యాధుల (స్కిన్) డిపార్ట్మెంట్ డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న జగన్ రెడ్డి :టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు నారా చంద్రబాబు నాయుడుపైన, అవినీతి అక్రమాలపై నిలదీసి మాట్లాడిన వారిపై జగన్ రెడ్డి అక్రమంగా తప్పుడు కేసులు పెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు విమర్శించారు.మంగళవారం టిడిపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని జగన్ రెడ్డి ప్రభుత్వం వేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసిందన్నారు. జగన్ రెడ్డి వేసిన తప్పుడు కేసులు ప్రజలకే కాకుండా న్యాయ స్థానాలకు కూడా బాగా అర్థమైపోయిందన్నారు. న్యాయ స్థానాలు అంటే తెలుగుదేశంపార్టీకీ అపారమైన గౌరవం నమ్మకం ఉందన్నారు. న్యాయ స్థానాల తీర్పులను శిరసావహిస్తామన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి వాటిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవాలని చూసిన జగన్ రెడ్డి కి న్యాయ స్థానాలు జ్ఞానోదయం కలిగించాయన్నారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా ప్రజల ముందు, న్యాయస్థానాల ముందు జగన్ పాచికలు పారలేదన్నారు.. హైకోర్టు ఇచ్చిన తీర్పునే ఇప్పుడు సుప్రీంకోర్టు కూడా సమర్థించిందన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పులెల రమేష్ బాబు,గడికోట సుబ్బరాయుడు, కొమ్మా శివ,కెజెపి రెడ్డెయ్యనాయుడు, బుంగటావుల రాజశేఖర్, సయ్యద్ మహమ్మద్ జిక్రి, విజయవర్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీని పరామర్శించిన ఎమ్మెల్యే మేడా దంపతులు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండల ఎంపీపీ గడ్డం జనార్దన్‌రెడ్డికి గత వారం రోజుల క్రితం కాలేయ మార్పిడి ఆపరేషన్ జరిగింది. గత కొద్ది రోజులుగా ఎంపీపీ గడ్డం జనార్దన్‌రెడ్డి కాలేయ సమస్యతో బాధపడుతూ గత వారం రోజుల క్రితం సికింద్రాబాద్‌లోని యశోదర ఆసుపత్రిలో ఆపరేషన్ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, ఆయన సతీమణి సుచరిత ఇద్దరు మంగళవారం ఎంపీపీ గడ్డం జనార్దన్‌రెడ్డిని యధోదర ఆసుపత్రిలో పరామర్శించారు. మేడా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ రాముని ఆశీస్సులతో తిరిగి సంపూర్ణ ఆరోగ్యంతో వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీపీని పరామర్శించిన వారిలో ఒంటిమిట్ట మండల వైసీపీ కన్వీనర్ గజ్జల శ్రీనివాసులురెడ్డి, వైసీపీ యువ నాయకులు చింతరాచపల్లె సర్పంచ్ ప్రతినిధి బొడ్డే వెంకట రమణ, నర్సకాటపల్లె సర్పంచ్ ప్రతినిధి ఎం.వెంకటరెడ్డి, మంటపంపల్లె వైసీపీ యువ నాయకులు గడ్డం నాగేశ్వరరెడ్డి ఉన్నారు.

జగన్‌పై షర్మిలమ్మ ఆరోపణలు సరికాదు

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్‌పై ఆయన సోదరి షర్మిలమ్మ అసత్య ఆరోపణలు చేయడం సరికాదని డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యుడు పైడిపల్లి కిశోర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ పీసీసీ చీఫ్‌గా షర్మిల బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జగన్‌పై అటు పరోక్ష ఇటు ప్రత్యక్ష ఆరోపణలు గుప్పించడం ప్రారంభించారన్నారు. సాధకర ణంగా ఎక్కడైనా కుటుంబంలో ఆస్తి తగాదాలు, చిన్నచిన్న గొడవలు సహజమేనన్నారు. ఇలాంటి వాటిని పరిష్కరించు కునేందుకు మార్గం ఉంటుందన్నారు. ఇంత మాత్రానికి వీధికి ఎక్కి సోదరభావం అనే కనికరం లేకుండా ఇష్టానుసా రంగా ఆరోపణలు చేయడం మంచి పద్ధతికాదన్నారు. ఒకవేళ రాజ్యసభ సీటు ఆశించే షర్మిలమ్మకు వైసీపీ నుంచి పొందే అవకాశం ఉందన్నారు. రు. వైఎస్ మరణానంతరం కాంగ్రెస్ పట్టించుకోవడంతో పాటు వైఎస్ కుటుంబ సభ్యులను పక్కనబెట్టిందన్నారు. దీంతో జగన్ కాంగ్రెస్‌పార్టీ నుంచి వైదొలగి వైఎస్సార్ సీపీ కొత్తపార్టీని స్థాపించా రన్నారు. అలాగే గతంలో జగన్ 16నెలల పాటు జైలులో ఉండటానికి కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కారణమని ప్రజలు భావిస్తు న్నారన్నారు. వైఎస్ కుటుంబాన్ని పక్కనబెట్టి కాంగ్రెస్‌పార్టీతో జతకలిపి ఇప్పుడు ఏకంగా జగన్‌పై ప్రత్యక్ష ఆరోపణలకు దిగడం శ్రేయస్కరం కాదన్నారు. గతంలో తాను జగనన్న వదలిన బాణాన్ని అని ప్రకటించిన షర్మిలమ్మ ఇప్పుడు తాను ఎవరు వదలిన బాణాన్ని కాదని చెప్పడం వెనుక అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. జగన్ అధికారం చేపట్టిన ఈ నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. జగన్ సంక్షేమ పథకాల వల్ల లబ్దిపొందిన ప్రతి ఒక్కరూ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆశిస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో ఎవరో చెప్పిన మాటలు విని జగన్‌పై విమర్శలు ఎక్కుపెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా షర్మిలమ్మ మనసు మార్చుకుని జగన్‌పై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని కోరారు.

140వ రోజు పవన్ అన్న ప్రజా బాట

విశాలాంధ్ర -సుండుపల్లి : మండలంలో 140 వ రోజు పవన్ అన్న ప్రజా బాటలో బాగంపల్లి, నీలవాండ్లపల్లి, కుప్పగుంట, దిన్నేమీదబలిజపల్లె, రెడ్డెంపల్లి, శివారెడ్డి కాలనీ, ఎల్లంపల్లి,లలో పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమాన్ని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు సుండుపల్లె వీర మహిళ సుగుణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ,వాటిని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలని ఆ పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య అన్నారు. మండలంలోని ప్రజలు జనసేన తెలుగుదేశం పార్టీకి ప్రజలు నీరాజనాలు అర్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలు జగన్ రెడ్డి పరిపాలన విసుగెత్తి ఉన్నారని ఎన్నికలు ఎప్పుడొస్తాయా అని ఎదురు చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపిపార్టీ మద్దతుదారున్ని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు మణికుమార్, పోలిశెట్టి శ్రీనివాసులు, చౌదయ్య,చంగల్ రాయుడు,కిశోర్ ,జనసేన వీర మహిళలు, సుగుణమ్మ,లక్ష్మమ్మ, సాహిర, శిరీష, మాధవి, పాల్గొన్నారు.

చంద్రబాబును ముఖ్యమంత్రి చేద్దాం

విశాలాంధ్ర-అట్లూరు : రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయడం ద్వారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా గెలిపించాలని మండల పరిశీలకులు శివయ్య స్వామి, అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వరికుంట బీసీ కాలనీ ఎస్సీ కాలనీ అట్లూరు పాత అట్లూరు తదితర గ్రామాలలో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాల్లోని పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా వద్దకు వెళ్లి టిడిపి వైసిపి పాలన మధ్య ఉన్న వ్యత్యాసాలను వివరించారు. వైసీపీ సైకో ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు జై కృష్ణారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, బద్వేల్ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రిషికేశవ, యువ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి, గంగిరెడ్డి, నర్సారెడ్డి, రామిరెడ్డి, వస్తానయ్యా, రామచంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, సంజీవ్, రాధాకృష్ణారెడ్డి, లక్కిరెడ్డి.నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో క్రీడా స్థలాన్ని పరిశీలించిన ఈఈ

విశాలాంధ్ర-రామాపురం: మండల పరిధిలోని ఏపీ ఆదర్శ పాఠశాలలో క్రీడా స్థలాన్ని మంగళవారం సమగ్ర శిక్ష టీం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీధర్ ఏ ఈ జిలాని భాష లు పరిశీలించారు. మాట్లాడుతూ ఈ పాఠశాలకు క్రీడ మైదానం లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి శ్రీ పథకం కింద మైదానానికి నిధులు మంజూరు అయ్యాయని ఆయన అన్నారు. ప్రస్తుతం మైదానం తయారు చేసుకునే దానికి లక్ష రూపాయలు నిధులు మంజూరు అయిందని మిగిలిన మొత్తం కూడా అంచనా ప్రకారం గా నిధులు మంజూరు అవుతాయని అన్నారు .త్వరలో మైదానాన్ని క్రీడా మైదానంగా తయారు చేస్తామని ఆయన అన్నారు. ప్రస్తుతం పిల్లలు ఆడే దానికి సరిగ్గా మైదానం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ కే యం డి అఫ్రోజ్ బేగం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ పాఠశాలలో సుమారు 500 పైగా బాల బాలికలు 6 నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్నారని అలాగే 9. 10. ఇంటర్మీడియట్ వరకు బాలికలకు వసతి గృహం కూడా ఉందని ఆమె దృష్టి తీసుకువెళ్లారు. ప్రస్తుతం లక్ష రూపాయల నిధులతో క్రీడ మైదానం ప్రారంభం చేసి ఇంకా మైదానం తయారు కొరకు అంచనా వేస్తున్నామని ఈ మొత్తం పీఎం శ్రీ నిధులను కేంద్రం పంపిస్తుందని వారు అన్నారు.

క్రీడాకారులను అభినందించిన అఫ్జల్ ఖాన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నియోజక వర్గానికి చెందిన విద్యా ర్థిని, విద్యార్థులు క్రీడల్లో మరింత వేగంగా రాణించాలని క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలు అధిరోహించి కడపకు పేరు,ప్రఖ్యాతులు తీసుకురావాలని వైయస్సార్సీపి నాయకులు అఫ్జల్ ఖాన్ అన్నారు. మంగళవారం కడప నగరం మారుతీ నగర్ లోని అఫ్జల్ ఖాన్ కార్యాలయం నందు ఇటీవల వైఫా రవి ఆధ్వర్యంలో 6వ వైఫా కప్ పోటీలు బెంగళూరు లోని యూనివర్సిటీ ఇండోర్ స్టేడియం నందు జరిగాయి. ఈ పోటీల్లో కడప నియోజకవర్గానికి చెందిన తైక్వాండో మాస్టర్ జంశీర్ వద్ద శిక్షణ పొందిన క్రీడాకారులు షైక్ హలీమా సాధియా,వివిధ విభాగాల్లో 4 (గోల్డ్ మెడల్స్),రాకేష్ అండర్ 55 విభాగాల్లో 2(గోల్డ్ మెడల్స్), షైక్ షిఫా, షైక్ బీబి అయిషా, జోహ,(గోల్డ్ మరియు సిల్వర్) సాధించిన వీరిన కడప అసెంబ్లీ నియోజ కవర్గ సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ అభినం దించారు.

కరోనా వారియర్స్‌కు వైద్యుల నివాళి

విశాలాంధ్ర - కడప : కడప నగర శివారు లోని రిమ్స్ మెడికల్ కళాశాల ప్రాంగణంలో కోవిడ్‌తో మృతి చెందిన వైద్యులు అమర వీరులకు ఘన నివాళులర్పిస్తూ వైద్యులు, వైద్య విద్యార్థులు మంగళవారం రిమ్స్‌లో ర్యాలీ నిర్వహించారు. మెడికల్ కళాశాల నుండి రిమ్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సురేఖ, రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సురేశ్వర్ రెడ్డి, మానసిక వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట రాముడు, పలువురు వైద్యులు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. కోవిడ్‌తో మృతి చెందిన వైద్యులకు నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ వైద్యులు తమ ప్రాణాలను సైతం అర్పించి కోవిడ్ బారిన ప్ర జలను కాపాడారన్నారు. వీరి జ్ఞాపకార్థం ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. కోవిడ్‌లో అమోఘమైన సేవలు అందించి ఎంతో మందిని కాపాడా రన్నారు. వైద్యుల సేవలు వెలకట్టలేనివన్నారు. వైద్యులు ప్రజల ప్రాణాలను సంరక్షించడం లో ముందంజలో వుంటారన్నారు. వైద్యుల అమరత్వం చిరకా లం స్ఫూర్తిదాయకంగా వుంటాయ న్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎంఓలు డాక్టర్ రాజేశ్వరి, గైనకాలజీ విభాగం విభాగాధిపతి డాక్టర్ లక్ష్మీ సుశీల, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సర్ఫరాజ్, డాక్టర్ అవ్వారు అర్జున్,రిమ్స్ డాక్టర్లు, పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర నాయకులు ఈశ్వరయ్యకు ఘనసన్మానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్యకి సన్మాన కార్యక్రమం అన్నమయ్య జిల్లా సిపిఐ ఆఫీసు నందు ఏపీ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు రంగారెడ్డి శ్రీకృష్ణదేవరా సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొని ఉన్న కరువు ఒక వైపున అకాల వర్షంతో పొగవైపున రాష్ట్రంలో పెద్ద ఎత్తున రైతులు నష్టపోవడం జరిగింది. అయితే కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి కరువు బృందం పంపడం జరిగింది. ఈ కరువు బృందం అనేది జిల్లాకు రెండు చోట్ల సర్వే చేసి చేతులు దులుపుకొని పోవడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అడిగే హక్కు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదని రైతులు రాష్ట్రములో కరువుతో విలయతాండం చేస్తుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరు తే విధంగా చూచి చూడనట్లు వ్యవహరిస్తున్నాయి. రైతులకు ఏమేమో పథకాలు పెడుతున్నామని చెప్పుకుంటున్నారు. తప్ప రైతులకు ఏమి ఒరిగింది లేదని అయితే రైతుల పైన ప్రభుత్వాలకు ఏ ఒక్కు చిత్తశుద్ధి ఉన్నా కూడా ఇప్పటికైనా నష్టపోయిన రైతులను గుర్తించి ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ రైతుకు సంబంధించిన సబ్సిడీ విత్తనాలు కానీ సబ్సిడీ మందులు కానీ మంజూరు చేసి ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలని మోటార్లకు మీటర్లు బిగించే విధానాన్ని మానుకోవాలని లేనియెడల రైతు సంఘం రైతులకు ఎన్నంటుండి రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వంగిమల రంగారెడ్డి మాట్లాడుతూ ఈ జిల్లాలో ఉండబడినటువంటి వెల్లుల్లి శ్రీనివాసా రిజర్వాయర్ చుండుపల్లి దగ్గర పించాడం అన్నమయ్య ప్రాజెక్టు పూర్తి చేయాలని ఇవన్నీ కొనసాగిస్తే రైతులుకు ఉండబడినటువంటి బోర్లు గానీ బావులు కానీ చెస్మేలంగా ఉంటాయని ఆయన అన్నారు. ఈ సమావేశానికి రైతులు రైతు సంఘాలు పార్టీ ప్రజా సంఘాలు అందరు కూడా హాజరయ్యారు.

కుష్టుపై అవగాహన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జాతీయ కుష్టు నిర్మూలన కార్య క్ర మం లో భా గంగా మంగళ వా రం పట్ట ణం లోని వైఎంఆర్ కాలనీయందు స్పర్శ కుష్టువ్యాధి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కుష్టు వ్యాధి గ్రస్తులను సమాజంలో వివక్షతను చూపక వారి గౌరవాన్ని స్వాగ తించాలన్నారు. వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమాభిమానాలు చూపిం చాలని కోరారు. వైద్యాధికారి డా. ఎన్ హిమబిందు మాట్లాడుతూ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని 30వ తేది నుండి ఫిబ్రవరి 15వ తేది వరకు 15రోజుల పాటు అన్ని వార్డులలో అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. వ్యాధిగ్రస్తులకు ఎండిటీ మందులు ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంది అన్నారు. డిప్యూటి పారామెడికల్ ఆఫీసర్ శివశంకరయ్య మాట్లాడుతూ కుష్టు వాధి లక్షణాలు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అలాగే ఎవరికైన శరీరంపై రాగి రంగు మచ్చలు, స్పర్శలేని మచ్చలు ఉంటే వెంటనే ఆరోగ్య కార్యకర్త లేక ఆశాకు చూపించాలన్నారు. అనంతరం వైఎంఆర్ కాలనీ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి ఆర్గనైజర్ ఎంవీ సుబ్బారెడ్డి, ఆరవేటి సుబ్బయ్య, రామచంద్రారెడ్డి మరియు ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి పేదలకు వరం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహాయ నిధి నుండి మంజూరు అయిన సహాయ నిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి వివరించి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించిన చెక్ లను మంగళవారం సాయంత్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, కోడూరు ఉప సర్పంచ్ తోట శివసాయి, పాటూరు శ్రీనివాసు లురెడ్డి, వీరనారాయణ రెడ్డి, ఎంపిటిసి ఎడుక మహేష్,మాజీ జెడ్పిటిసి మారెళ్ల రాజేశ్వరి,పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు పాల్గొన్నారు.

కమ్మ భవన్‌కి వేమన సతీష్ విరాళం

విశాలాంధ్ర -రాజంపేట: అటు అమెరికాలో మరియు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో తన సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువయిన వేమన సతీష్ మరోమారు అన్నమయ్య జిల్లా రాజంపేటలో నూతనంగా నిర్మించనున్న కాకతీయ సేవా సమితి "కమ్మ భవన్ " నిర్మాణానికి మాజీ తానా అధ్యక్షులు శ్రీ వేమన సతీష్ యాభై లక్షల రూపాయలు భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భముగా కమ్మ సంఘం ప్రతినిధులు వారిని దుశ్శాలువ మరియు గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో జిల్లా కమ్మ సంఘం అధ్యక్షులు గొల్లపూటి శివన్నారాయణ చౌదరి, కార్యదర్శి కొల్లి రెడ్డయ్య నాయుడు, ఉపాధ్యక్షులు నాగినేని నవీన్ నాయుడు, కోశాదికారి దగ్గుపాటి వెంకటేష్ నాయుడు, తెలుగు దేశం పార్టీ మాజీ మండలాధ్యక్షులు తరిగోపుల సంజీవ్ నాయుడు, బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు, ఎన్. ఆర్.ఐ టీడీపీ కువైట్ ప్రధాన కార్యదర్శి మల్లి మరోతు,కమ్మ సంఘం కార్యవర్గ సభ్యులు గోనుగుంట్ల మల్లికార్జున నాయుడు, దియ్యాల రమణ, కొల్లపనేని రాంబాబు నాయుడు, మేకా నరసింహులు నాయుడు ,గొల్లపూటి బాలసుబ్రమణ్యం నాయుడు, పతకమూరి తారక్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు శ్రీరామరక్ష ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-లింగాల: పేదలకు ఆరోగ్య సుర క్ష శ్రీరామరక్ష అని ఎంపీడీవో సురేంద్రనాధ్ అన్నారు. మండలంలోని కోమన్నూతల గ్రామంలో ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాన్ని ఆయనతో పాటు ఎంపీటీసీ రాజాలు మంగళ వారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కార్యక్రమం ద్వారా అనేక ప్రయోజనాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వి ని యోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ సుబాషిణి పాల్గొన్నారు.

ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-కడప రూరల్ : మంగళవారం కడప నగరంలోని చిలకల బావి దగ్గర ఉన్న ఏఐటీయూసీ ఆఫీస్‌లో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర డిప్యూటీ సెక్రెటరీ ఉద్దె. మద్దిలేటి. మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరులో జనవరి 28న ఆదివారం రోజు న జరిగిన ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కడప జిల్లా 5వ జిల్లా నిర్వహించారు. ఈ మహాసభల్లో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ (బుజ్జి) రాష్ట్ర డిప్యూటీ సెక్రెటరీ ఉద్దె. మద్దిలేటి ఆధ్వర్యంలో నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా గౌరవ అధ్యక్షులు గా ఉద్దె. మద్దిలేటి. (కడప), -కడప జిల్లా అధ్యక్షుడు గా బి. రామాంజనేయులు. (వేంపల్లె), కడప జిల్లా ప్రధాన కార్యదర్శి కె. లింగన్న, (కడప), కడప జిల్లా డిప్యూటీ సెక్రెటరీ చిన్న ఓబన్న (ఏసోబ్). (ప్రొద్దుటూరు), కడప జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి (శ్రీరాములు (మైదుకూరు), కడప జిల్లా సంయుక్త అధ్యక్షులుగా ఓబులేసు. (వేంపల్లె), కడప జిల్లా ఉపాధ్యక్షులుగా ఎమ్. రామాంజనేయులు. (కడప), కడప జిల్లా ఉపాధ్యక్షులుగా వీరయ్య. (మైదుకూరు), కడప జిల్లా ఉపాధ్యక్షులుగా బాలాజీ. (వేంపల్లె), కడప జిల్లా ఉపాధ్యక్షులు గా రమేష్ (పోరుమామిళ్ల), కడప జిల్లా సహాయ కార్యదర్శులుగా ఈశ్వరయ్య (కడప), కడప జిల్లా సహాయ కార్యదర్శులు గా కె సుబ్బరాయుడు (ప్రొద్దుటూరు), కడప జిల్లా సహాయ కార్యదర్శిగా వెంకటరమణ (కొండాపురం), కడప జిల్లా సహాయ కార్యదర్శిగా వీరయ్య (కలసపాడు), కడప జిల్లా కోశాధికారి గా నాగేశ్వరరావు (వేంపల్లె), 17 మంది ఆఫీస్ బేరర్స్ తో పాటు 51 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. రామాంజనేయులు, కే. లింగన్న మాట్లాడుతూ. కడప జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ ను వచ్చేంతవరకు పోరాటం కొనసాగిస్తామని.వారు తెలిపారు.భవన నిర్మాణ కార్మిక సంఘం నిర్మాణం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే లింగన్న జిల్లా అధ్యక్షులు బి రామాంజనేయులు జిల్లా ఆఫీస్ బేరర్స్ బాలాజీ, నాగేశ్వరరావు, రామాంజనేయులు, బుజ్జి, (శ్రీను, మల్లికార్జున, బాలగంగులు, పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- మదనపల్లె రూరల్ : గ్రామ, వార్డ్ సచివాలయం ఉద్యోగుల సంఘం గ్రామ,వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్య నూతన క్యాలెండర్ -2024ను మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డి, వైస్ చైర్మెన్లు జింకా వెంకటాచలపతి,నూర్ ఆజం మరియు మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా పనిచేస్తున్న సచివాలయం ఉద్యోగులు సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటాదని తెలిపారు.రాష్ట్రంలో గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ఒకేసారి 1.30 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సచివాలయ ఉద్యోగులు రుణపడి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బీవీ ఖాజా,సరిత బాలగంగాధర్ రెడ్డి,శ్రీనివాసులు,రజిని నరేంద్ర,సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజు,అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు సీపీ వినోద్ కుమార్, నాయుకులు విజయ్ కుమార్ రెడ్డి,నందిని,అభిషేక్,సతీష్, ఆనంద్,హరి,రవి నాయక్,రవి శ్రీకాంత్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

గండబోయనపల్లి జెడ్పి హైస్కూల్‌కు జాతీయ హరిత పాఠశాల అవార్డు

విశాలాంధ్ర- మదనపల్లి : వాల్మీకిపురం మండలం గండ బోయనపల్లి జెడ్పి హైస్కూల్‌కి న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి నిర్వహించిన గ్రీన్ స్కూల్ ప్రోగ్రాంలో భాగంగా దేశంలోనే ఉత్తమంగా నిలిచినందుకు ల్యాండ్ మేనేజ్మెంట్ అవార్డును న్యూఢిల్లీలోని. స్టైయిన్ ఆడిటోరియం లో ప్రదానం చేశారు. నేషనల్ గ్రీన్ స్కూల్ ప్రోగ్రామ్‌లో భాగంగా పాఠశాల ఆవరణలో ఉన్న స్థలంలో 6 సంవత్సరాల నుండి 1.75 ఎకరాలలో మియావాకి మిని ఫారెస్ట్‌ని పెంచుతున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్. ఎమ్ రెడ్డి మోహన్, గ్రీన్ టీచర్ కిషోర్ కుమార్, ఎన్.జి.సి.విద్యార్థులను ఎన్.జి.సి. డైరెక్టర్ పి.ప్రవంతి, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం, ఉప విద్యాశాఖాధికారి వరలక్ష్మి, రాష్ట్ర ఎన్జీసీ కో-ఆర్డినేటర్ నీలకంఠ, జిల్లా ఎన్జీసీ కో-ఆర్డినేటర్ రవీంద్ర రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

భారతరత్న అవార్డు గ్రహీత ఠాకూర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-మదనపల్లి : బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ కు నరేంద్ర మోడీ ప్రభుత్వం అవార్డు ప్రకటించిడం జాతి గర్వకారణమని నాయి బ్రాహ్మణ సంఘం కమిటీ భవనంలో ఠాకూర్ పటానికి. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తమ జాతికి గుర్తించి భారతరత్న అవార్డు కేటాయించడం ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాజంపేట బిజెపి ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ అన్నగారి వర్గాలకు చెందిన ఠాగూర్ తమకు ఆదర్శమన్నారు. బీసీలకు 26% రిజర్వేషన్ కల్పించిన. ఘనత అలాగే సంపూర్ణ మద్యపాన అందరికీ ఆద ర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అజ్మతుల్లా ఖాన్ సాయి బ్రాహ్మణ సంఘం నాయకులు శంకర్ సదాశివ కృష్ణమూర్తి గంగాధర్ మంజునాథ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర -పీలేరు :ఆర్యవైశ్య సంఘం మరియు. వాసవి క్లబ్, వాసవి కపుల్స్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూన సత్యం, పామిడి మల్లికార్జున, మహల్ రవి, వాసవి క్లబ్ గవర్నర్ సురేష్ బాబు, జూటూరు అరవింద్ ,జయ, మహీధర్, రేవూరి సుధీర్, సకల రమేష్, తులసి కృష్ణ ,హరి,భరత్, శివపనిష్, గోవర్ధన్,అనిల్,సురేష్ శంకర ఉమామహేష్ బాలాజీ, రాచపల్లి కృష్ణమూర్తి,కొత్త కృష్ణమూర్తిపాల్గొన్నారు.

దళిత కాలనిలో సమస్యల వెల్లువ -పాలకుంట శ్రీనివాసులు ఆగ్రహం

విశాలాంధ్ర-పీలేరు:నేడు సివిల్ రైట్స్ డే నీ అగ్రహారం పంచాయతీ అరేంవారిపల్లి ఎస్టీ కాలనిలో తహసీల్దార్ ధనుంజయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు పాల్గొన్ని మాట్లాడుతూ దళిత కాలనిలో సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పరిష్కార మార్గంగా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని పాలకుంట శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి నిర్మాణాలు పూర్తి చేసిన తర్వాత పట్టా లు మంజూరు చేస్తామని గ్రామ వీఆర్వో ,హౌసింగ్ అధికారులు కాలనీవాసులకు చెప్పడంతో ఏడు గురు కాలనీవాసులు ఇంటి నిర్మాణ పనులు చేపట్టి ఇంటి నిర్మాణ పనులు పూర్తి కావస్తున్న ఇంత వరకు సంబంధిత అధికారులు పట్టాలు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. అదేవిధంగా ఈ కాలనీ నందు రెండు వీధులకు కరెంట్ లైను లేక కటిక చీకటిలో ప్రజలు జీవిస్తున్నారని, నీటి సమస్య ఎక్కువగా ఉందని సంబంధిత అధికారులు ఈ కాలనీకి ప్రత్యేకంగా బోరు వేసి ,సింటెక్ ట్యాంకు ఏర్పాటు చేయాలని కోరారు. హౌసింగ్ అధికారులు ఇంటి నిర్మాణ లు పూర్తయిన బిల్లులు పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర గిరిజన సమైక్య నాయకులు కిల్లా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ పంచాయతీలో ఎస్టీ కాలనీ ఉందా అని ఎవరు గుర్తించడం లేదని, ఎవరికి తెలియదని కావున కాలనీకి చెంచులక్ష్మి కాలనీ గా నామకరణం చేయాలని, ఇండ్లు లేని వారికి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మురళీమోహన్ రెడ్డి, ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డి, ఎస్ఐ రమణ, ఏపీవో మహేశ్వర్, ఏవో రమాదేవి, ఎంపీటీసీ అమరనాథ్ రెడ్డి, అధికార యంత్రాంగం, బాస్ నాయకులు ఎర్రబెల్లి మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ నేతలు గండికోట వెంకటేష్, జాన్ నేత మల్లికార్జున, సురేంద్ర, మాల మహానాడు నేత దంపెట్ల ఆనంద, నాగేంద్ర పాల్గొన్నారు.

కృష్ణ చైతన్య ఫార్మసీ కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదుచేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ్ డిమాండ్

విశాలాంధ్ర -మదనపల్లి : పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న కృష్ణ చైతన్య ఫార్మసీ కళాశాల యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ కృష్ణ చైతన్య ఫార్మసీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థుల చేత వారికి సంబంధం లేని కంప్యూటర్ తరగతులు ఇస్తామని ఒక్క విద్యార్థి నుంచి2900 ఫీజు వసూలు చేసి విద్యార్థులకు గత కొన్ని నెలలుగా కోర్సు ఏమాత్రం చెప్పకుండా విద్యార్థులను మోసం చేస్తున్నారన్నారు. కృష్ణ చైతన్య కళాశాల యాజమాన్యం కేవలం విద్యార్థుల ఫీజుల కోసమే కళాశాల నడుపుకుంటూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందని అదేవిధంగా గతంలో కూడా ఆ కళాశాలలో అత్యధిక ఫీజులు వసూలు చేసే తరుణంలో అక్కడ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా కళాశాల ఫీజులు చెల్లిస్తే పరీక్ష హాల్ టికెట్లు ఇస్తామని బెదిరింపులకు గురిచేసి అక్కడ చదువుతున్న విద్యార్థులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారు. అందులో భాగంగానే ఇవాళ విద్యార్థుల దగ్గర నుంచి దాదాపు లక్ష రూపాయలకు 100000 పైగా వసూలు చేసి కళాశాల యాజమాన్యం పట్టి పట్టనట్లుగా విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్నారని అన్నారు. వారిపై చర్య తీసుకోకుంటే విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ తదితరులు పాల్గొన్నారు.

ఐఏఏ కోవిడ్ అమర వైద్యుల దినోత్సవం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు లో ఐఏఏ కోవిడ్ అమర వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించినట్లు పీలేరు ఐ యం ఏ అధ్యక్షులు, పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన వారి మరియు దేశ రక్షణ, సమగ్రతల కొరకు అసువులు బాసిన జవాన్ల సంస్మరణకు ప్రతీకగా నిలిచిన జాతిపిత మహాత్మ్ముని వర్ధంతి స్ఫూర్తిగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్, దేశ వ్యాప్తంగా కోవిడ్ మహమ్మారి వ్యతిరేక పోరాట సేవలలో అసువులు బాసిన 2024 కోవిడ్ అమర వైద్య దినోత్సవం గా జరుప తలపెట్టినది.పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఐ.ఏ పూర్వ జాతీయ అధ్యక్షులు జాతీయ ప్రధాన కార్యదర్శి అయిన డా.కె.కె. అగర్వాల్, ఆంధ్రప్రదేశ్ కి చెందిన పూర్వ జాతీయ ఉపాధ్యక్షుడు, రాష్ట్రాధ్యక్షుడు స్ఫూర్తి ప్రధాత డా, పొట్లూరి గంగాధర రావు. గుడివాడలో పాటుగా సుమారు రెండు వెలకు పైగా సభ్యులను దేశ వ్యాప్తంగా ఈ మహమ్మారి వ్యతిరేక పోరాటంలో కోల్పోయాం. ఆంధ్రప్రదేశ్ లో సుమారు 124 కోల్పోవటం జరిగింది.అప్పటికీ ఎటువంటి విధి విధానాలు లేని ఈ వ్యాధి చికిత్సలో, విధి విధానాలు ఏర్పాటులో ఈ అమరవీరుల కృషి అతవ్యం, నిస్మరణీయం.కావున ఇట్టి వారిని "కోవిడ్ అమర వైద్యులు" గా గుర్తించడం సముచితంగా భావిస్తున్నాం. వారి కుటుంబ సభ్యులలో ఈ సందర్భంగా సహ అనుభూతి పంచుకుంటున్నా కోవిడ్ సందర్భంగా ప్రజలు ప్రభుత్వాలు మాపట్ల చూపినే ఆదరాభిమానాలకు కృతజ్ఞతాభినందనలు.అది సందర్భంలో కోవిడ్ వంటి కష్టకాలంలో కూడా వైద్యుల పై జరిగిన దాడులు మమ్మల్ని కలనివాయి! ఇప్పటికీ కొనసాగటం మమ్ములను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. నిరంతరం వైద్య సేవలలో నిమగ్నమైన వారి స్ఫూర్తికి ఇటు వంటి దాడులు విఘాతాన్ని కల్గిస్తాయి. అనితరసాధ్యమైన వీరి సేవలను, త్యాగాలను మరియు అమరత్వాన్ని సుస్మరిస్తూ, 30 జనవరి 20240 కోవిడ్ అమర వైద్యుల దినోత్సవం గా అన్ని ఐఎంఏ స్థానిక శాఖలలో నిర్వహించాలనినిర్ణయించటమైనది. వైద్యులు, వైద్య విద్యా సంస్థలు, అనుబంధ సంస్థలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు స్థానిక శాఖలలో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యులు ఈశ్వరా సురేంద్ర, నాగవేణి, పవన్ కుమార్ తతితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభలకు జనాదరణ చూసి ఓర్వలేకఅక్రమకేసులు

విశాలాంధ్ర-పీలేరు:పీలేరు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా చంద్రబాబు చేపట్టిన సభలకు వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్షాలపై అక్రమ కేసులు నమోదు చేస్తుందని, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటపల్లె బాబురెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు.కక్ష సాధింపు చర్యలతో తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులతోపాటు ఆఖరికి ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేసి 52రోజులపాటు చేయని తప్పుకు శిక్ష అనుభ వించారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబుపై నమోదు చేసిన కేసుల్లో బెయిల్ రద్దు చేయాలని అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ వేయగా వైసీపీ ప్రభుత్వానికి చుక్కె దురైందని జగన్మోహన్ రెడ్డికి ఒక చంపపెట్టు లాంటిదని అన్నారు.వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను చంద్రబాబు ప్రజల్లోకి తీసుకుపో తున్నందుకే అక్రమ కేసులు నమోదు చేయడం, బెదిరింపులకుపాల్పడడంసబబుకాదనిహితవుపలికారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు యల్లెల రెడ్డెప్పరెడ్డి, జయచంద్రా రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి స్పోర్ట్స్ మల్లి,ప్రముఖనేత కొత్తపల్లి శ్రీనాద్ రెడ్డి,పోలిశెట్టి సురేంద్ర, మండల తెలుగు యువత అధ్యక్షులు రియాజ్, రెడ్డిబాషా,రమణా రెడ్డి,సుబ్బయ్య, షౌఖత్, బిసి మండల అధ్యక్షులు అప్పస్వామి,కృష్ణయ్య, భాస్కర, వెంకటేష్,శ్రీ రాములు, రెడ్డిముని, గురుమోహన, అబ్బవరం సురేష్,వెంకట రమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగాతాటిపత్రి లక్ష్మీదేవి రామకృష్ణ

విశాలాంధ్ర-పీలేరు:వైఎస్సార్సీపీ గెలుపేలక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పీలేరు పట్టణం ఆర్టీసీ నల్లగుట్టకు చెందిన తాటిపత్రి లక్ష్మీదేవి రామకృష్ణను వైఎస్సార్సీపీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా నియమించారు. మంగళవారం ఆమె తిరుపతిలో మంత్రిని కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసేవారికి సముచిత స్థానం ఇస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘన విజయాన్ని సాధించడానికి కృషి చేయాలని సూచించారు.

దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చిన మహనీయుడు గాంధీజీ:ఆర్జే వెంకటేష్

విశాలాంధ్ర-మదనపల్లి : భారతదేశానికి స్వతంత్రం తేవడంలో మహాత్మా గాంధీ చేసిన కృషి మరువలేనిదని రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం మదనపల్లిలోని పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశ ప్రజల అందరిని ఒక తాటి పైకి తెచ్చి ఎన్నో ఉద్యమాలు త్యాగాలు చేసిన మహనీయుడు అన్నారు. బ్రిటీష్ వారి పాలనను అంతం పలికి దేశానికి స్వతంత్రం తేవడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ మహిళా ప్రధాన కార్యదర్శి విజయమ్మ, రాజంపేట పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి, గండికోట గణేష్, ఏ ఆర్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెంటర్ డ్రైనేజీ పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక పుర పాలక పరిధి లోని 11వ కౌన్సిల్ వార్డులో రూ 15 లక్షల వ్యయంతో నిర్మించ తల పెట్టిన సెంటర్ డ్రైనేజీ నిర్మాణం పనులకు మంగళ వారం మున్సిపల్ చైర్మన్ మూ లే హర్షవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ పెన్నా రషీద్ తో కలిసి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి భూమి పూజ చేశారు ఈ నిధులను ఎంపీ అవినాష్ రెడ్డి తన కోట నుండి కేటాయించారు ఈ సందర్భం గా కౌన్సిలర్ రషీద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారం, చైర్మన్ చొరవతో ఈ పనులు సాధ్యమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు నిర్మాణం పనులు పూర్తయితే సౌకర్యం కలుగుతుందని నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే13,14 వార్డుల పరిధిలోని టవర్ వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులకు కూడా భూమి పూజ చేశారు ఆయా వార్డుల కౌన్సిలర్లు కోకో కోల గౌస్, షాహిద్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమాలలో జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, వైస్ చైర్మన్ యూసఫ్ తోపాటు కరిముల్లా, పకరుద్దీన్, షర్ఫుద్దీన్, ఇస్మాయిల్, సునీల్, మస్తాన్ వల్లి ,అస్తు బాయ్ బ్రదర్స్ పలువురు ప్రజా ప్రతినిధులు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీ విజయం తథ్యం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీ సిద్దంగా ఉందని వైసీపీ విజయం తథ్యమని వైఎస్ జగన్ తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఒంటిమిట్ట మండల యువ నాయకులు నలుగొండు వెంకటసుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కువైట్ నుంచి చరవాణిలో విశాలాంధ్రతో మాట్లాడుతూ జగన్ శంఖారావం పూరించి ఢంకా మోగించి యుద్ధానికి సిద్ధమంటూ పోస్టర్లను నలుగొండు వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఒంటిమిట్ట మండల వ్యాప్తంగా కూడళ్లలో ఏర్పాటు చేశారు. ఈ పోస్టర్లు వేయడం ద్వారా మండల వ్యాప్తంగా రాజకీయ చర్చ వేడెక్కింది. రాబోవు ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలందరు తిరిగి జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించిన రాజంపేట నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి మిథున్‌రెడ్డిలను అత్యధిక ఓట్లతో గెలిపించుకోవాల్సిన బాధ్యత రాజంపేట నియోజకవర్గ ప్రజలది, రాజంపేట పార్లమెంటు ప్రజలదని అభ్యర్థులను గెలిపించుకుంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి సీఎం అవుతారన్నారని ఆయన సూచించారు.

శ్రీనల్లనమ్మ తల్లికి ప్రత్యేకపూజలు



విశాలాంధ్ర-యర్రగుంట్ల : వీరపునాయుని పల్లె మండలం లోని కీర్తిపల్లె గ్రామంలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ నల్లనమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాలు మంగళవారం రెండవ రోజు ఘనంగా కొనసాగా యి. ఈ సందర్భంగా జరిగిన గ్రామోత్సవంలో అమ్మవారు భక్తులకు అభయమిస్తూ కనువిందు చేశారు. చెక్కభజన, కోలాట నృత్యాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. అమ్మవారికి భక్తులు బోనాలు, మొక్కులు చెల్లించుకున్నారు. అగ్నిగుండం కార్యక్రమం ఆకర్షించింది. గ్రామానికి చెందిన ఆడపడుచులకు వడిబియ్యం, పసుపు కుంకుమ, బట్టలు అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ చైర్మన్ రామిరెడ్డి విజయ కుమార్‌రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

రిమ్స్‌లో ఎంఎన్ఓ పొట్ట రమణయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమం

విశాలాంధ్ర -కడప : కడప నగర శివారులోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ రిమ్స్ ఐపీ బ్లాక్ లోని సెమినార్ హాల్ నందు ఎంఎన్ఓ పొట్ట రమణయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈయన గత 32 సంవత్సరాలుగా రిమ్స్ నందు విశిష్ట సేవలందిస్తూ మంగళ వారం నాడు పదవి విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి ఏపీ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పి. వెంకటసుబ్బయ్య అధ్యక్షతన పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ రిమ్స్ సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ రమాదేవి, సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ శ్రీనివాసులు, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, డిప్యూటీ ఆర్ఎంవోలు గ్రేడ్-1 నర్సింగ్ సూపరింటెండెంట్ మాధురి లత పాల్గొన్నారు. వారందరు మాట్లాడుతూ ఎవరు ఎంత కాలానికి మార్గదర్శకంగా ఉంటా రో తెలియదు కానీ ఈ పదవి ఉన్నంతకాలం ఈ పదవిలోకి వచ్చే వారందరికీ మీరే మార్గదర్శకులు ఎందు కంటే మీ పనితీరు అంత గొప్పదని పేర్కొ న్నారు. ఎటువంటి పదవికైనా ఒకరికి కొంత పరిమిత కాల మే ఉంటుంది. అలాగే వ్యక్తి వయస్సు రిత్యా ఉద్యోగానికి కూడా పరిమిత కాలమే పని కాలముగా ఉం టుంది. ఇలా పదవీ విరమణ ఉంటుంది. ఉద్యోగ విరమణ ఉంటుంది. పదవికి కానీ ఉద్యోగానికి కానీ వన్నె తెచ్చి, మరలా అటువం టి వ్యక్తి ఎప్పుడు ఆ పదవిని అలంకరిస్తారని పేర్కొన్నారు. తర్వాత పొట్ట రమణయ్య దంపతులను పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. రమణయ్య మాట్లాడు తూ 1991 పాత రిమ్స్ నందు ఉద్యోగంలో చేరానన్నారు. 2002 లో ఎంఎన్ఓ పోస్టులో చేరి సర్వీస్ చేసుకుంటూ వచ్చాను అన్నారు. ప్రతి ఉద్యోగి హాస్పటల్లో పేషెంట్లకు సర్వీస్ చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని, సీనియర్ ఉద్యోగి అనుభవా లను జూనియర్ ఉద్యోగులు తీసుకొని ముందుకు పోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్లు వరదరాజులు, సునీత, గ్రేడ్- 2 నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీకాంత, హాస్పిటల్ పరిపాలన విభాగం సిబ్బంది, రిమ్స్ ఆప్కాస్ కమిటీ సిబ్బంది, తోటి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

వీరశివారెడ్డి రాజకీయ చరిత్ర అందరికీ తెలిసిందే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వీరు శివారెడ్డి రాజకీయ చరిత్ర అందరికీ తెలిసిం దేనని కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. నోరు ఉంది కదా అని ఇష్టానుసారంగా మాట్లాడ డటం హాస్యాస్పదం అన్నారు. ఆయన రాజకీ య చరిత్ర అందరికి తెలిసిందే అన్నారు. పేకాట, క్లబ్బులు,సారాయి దుకాణాలు, నడిపించిన ఘనత ఆయనది అన్నారు. ఏదో అదృష్టం బాగుండి అప్పట్లో అదృష్టం బాగుండి ఎమ్మెల్యే అయ్యావనరు. వైఎస్ కుటుంబ మద్దతుతోనే టీడీపీ లో ఉన్నా నువ్వు ఎమ్మెల్యే అయ్యా ఉన్నారు. రెండవ సారి కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే గా గెలిచావు అన్నారు. అధికారం ఎక్కడ ఉంటే అక్కడ వీరశివారెడ్డి ఆ పార్టీలో ఉంటాడన్నారు. ఎమ్మెల్యే గా ఫైరవీలు, ఉద్యోగాల బదిలీలు, అక్రమ ఇసుక అన్ని అక్రమాలు చేశాడన్నారు. ఇసుక దొంగ ఆయనే.. సారాయి దొంగ ఆయనే అన్నా రు. హైదరాబాద్, బెంగళూరులో వాహ నాల దొంగతనాలకు పాల్పడిన చరిత్ర వీరశివారెడ్డి ది అన్నారు. బెట్టింగ్ రాయుడు అనేది ఆయ నకు ప్రత్యేక బిరుదు ఉందన్నారు. ఇంకొకరి గురించి వీరశివారెడ్డి మాట్లాడటం హేయమైన చర్య అని అన్నారు. కేసులు మాఫీ అయ్యేం దుకు 2019 ఎన్నికల తర్వాత వైసీపీకి మద్దతు ఇస్తున్న అన్నారు. బెంగళూరులో అనేక సార్లు జగన్ ను కలిసిన విషయం వాస్తవం కాదా అన్నారు. నా పై చేసిన భూ కబ్జాలు చేసిన ఆరోపణలకు ఆయన కట్టుబడి ఉండాలన్నారు. ప్రతి జిల్లాలో చంద్రబాబు కు ఆస్తులు ఉన్నాయన్నారు. ప్రతి రాష్ట్రంలో చంద్రబాబుకు బినామీలు ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో 175 కి 175 సీట్లు వైసీపీ కైవసం చేసుకుంటుందని జోష్యం చెప్పారు ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

సుప్రీమ్‌కోర్టు తీర్పు జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు: టీడీపీ

విశాలాంధ్ర-పులివెందుల: మాజీ ముఖ్యమం త్రి చంద్రబాబుపై సుప్రీమ్‌కోర్టు ఇచ్చిన తీర్పు జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు అని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి అశోక్, కార్యనిర్వాహక కార్యదర్శి నాగిరెడ్డి, సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, అమర్‌లు పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్‌రోడ్ కేసులు జగన్‌రెడ్డి ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలిందన్నారు. చంద్రబాబు ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్ సుప్రీమ్‌కోర్టు కొట్టివేసిం దన్నారు. సుప్రీమ్‌కోర్టు ఇచ్చిన తీర్పును చూసి వైసీపీ నాయకులు సిగ్గుతెచ్చుకోవాల్సి ఉందన్నారు. జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు, జిమ్మిక్కులు చేసినా సరే రాష్ట్ర ప్రజలు చంద్రబాబు వెంటే ఉన్నరన్న నగ్న సత్యం వైసీపీ నాయకులు గ్రహించాలని వారు హితవు పలికారు.

డాక్టర్లు ఇచ్చిన సూచనలు సలహాలు పాటించాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : డాక్టర్లు ఇచ్చే సూచ నలు సలహాలు పాటిస్తే ఎటువంటి వ్యాధులైనా నయం చేయవచ్చుని అడిషినల్ జిల్లా వైద్యాధికారిణి శైలజ పేర్కొన్నారు. మంగళవారం గాంధీ వర్థంతి సందర్భంగా శెట్టిగుంట గ్రామ పంచాయతీలోని లెప్రసి కాలనీలో ఏర్పాటు చేసిన స్పర్శ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లెప్రసి కాలనీ వాసులు 39 మందికి విలువైన ఎంసిఆర్ చెప్పులు ఉచితంగా అందజేశారు. మురగన్ స్వీట్స్ గోపీనాథ్ ద్వారా 150 మందికి స్వీట్లు పంచి పెట్టారు. డిపిఎంఓ ద్వారా బ్రెడ్, అల్సర్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శెట్టిగుంట డాక్టర్ సందీప్, రాజంపేట డిఎల్టి మెడికల్ ఆఫీసర్ పిఎంఓ రవికుమార్, ఫిజియో థెరపీ గురప్ప, డిపిఎంఓ సంబు ప్రసాద్, వేణుగోపాల్, సూపర్ వైజర్ బాలకృష్ణం రాజు, హెల్త్ అసిస్టెంట్ శివశంకర్ గౌడ్, ధనుంజయనాయుడు, ఎఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పిఎస్, ఆశా కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

.. జాగ్రత్త వహించాలి

(మొదటి పేజీ తరువాయి) పార్ట్ టైం జాబ్స్, మ్యాట్రిమోనియల్ సైట్లను వినియోగించేటప్పుడు అత్యంత జాగరుకతతో ఉండాలన్నారు. ఫేస్బుక్, ట్విట్టర్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ ఇతర మాధ్యమాలలో పాస్వర్డ్ ఎవరు ఊహించనిది ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చే బహుమతులు, కొరియర్లు, లాటరీ, బోనస్ లు వంటివేవీ నమ్మవద్దని అలా నమ్మి మోసపోయిన వారి గురించి ఉదాహరణలతో వివరించారు. పిఓల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వైవియు సమన్వయకర్త డాక్టర్ ఎన్ వెంకట్రామిరెడ్డి, సైబర్ సెక్యూరిటీ ఎస్సై జీవన్ రెడ్డిని వైవియు పివోల తరపున రాజారావు, సి.సుబ్బరామయ్య, డా.సచిదేవి, నాగనవీన్, పిఓలు ఆచార్య అనిత, డా.వసు గోవర్ధన్ రెడ్డి, డా. ఎస్వీ వెంకటరమణ, డా. రాఘవేంద్ర, పాల్గొన్నారు.

హిందువుల కన్నెర్రతో క్షమాపణలు చెప్పిన ఎమ్మార్వో

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : 29/01/24 న కడప ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగిన హిందూ దేవి దేవతల విగ్రహాల కూల్చివేత సంఘటన నేడు హిందూ సంఘాల సంఘటితతో తీవ్ర పరిణామాలకు దారితీసింది. నగరంలోని హిందూ సంఘాలు అన్నీ ఏకమై నిన్న జరిగిన దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తూ ఎమ్మార్వో కార్యాలయం వద్ద నేడు 30/01/24 ఉదయం రోడ్డుని బ్లాక్ చేసి భారీగా ధర్నా చేపట్టారు.అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ ధర్నాలో పాల్గొని హిందూ సంఘాలకు మద్దతు ఇవ్వడం జరిగింది.బిజెపి నాయకులు బైరెడ్డి మధుసూదన్ రెడ్డి,మునగా సతీష్,చలపతి, లక్ష్మీనారాయణ రెడ్డి ,బాలకృష్ణ యాదవ్, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసులు,పద్మ భాయి, మాదినేని రామసుబ్బయ్య,లక్ష్మణరావు, తెలుగుదేశం నాయకులు శ్రీనివాసరెడ్డి (వాసు), కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మాధవి, హరిప్రసాద్, దుర్గాప్రసాద్, జనసేన నాయకులు సుంకర శ్రీనివాస్, వైసిపి కార్పొరేటర్లు సూర్యనారాయణ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, న్యాయవాది భారవి, వి. హెచ్. పి రాం మహేష్,జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు విజయ్ బట్టర్, హౌసింగ్ బోర్డ్ రామాలయం ధర్మకర్త వెంకట్ రెడ్డి, సమరసత సేవ సంస్థ సభ్యులు,ఇతర హిందూ సంఘ నాయకులు, తదితరులు ఈ దుస్సంఘటనను ఖండిస్తూ ఎమ్మార్వో కార్యాలయం వెనుక ఉన్న దేవాలయ నిర్వాహకులకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. హిందూ సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా హాజరై బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సంఘటన గురించి హిందూ సంఘ నాయకులతో ఆర్డిఓ చర్చించడం జరిగింది. హిందూ సంఘ నాయకుల డిమాండ్లను అంగీకరిస్తూ యధావిధిగా ఆలయాన్ని నిర్మిస్తామని మీడియా ప్రతినిధుల సాక్షిగా ఆర్డీవో హామీ ఇచ్చారు. అంతటితో ఆగని హిందూ సంఘ నాయకులు ఎమ్మార్వో బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఆయనపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంతకూ ఎమ్మార్వో రాకపోవడంతో చివరకు హిందూ సంఘ నాయకులు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట రోడ్డుపై షామియానా వేసి తమ నిరసన వ్యక్తం చేశారు. చివరకు ఎమ్మార్వో ఆందోళనలు చేస్తున్న ప్రదేశానికి వచ్చి బే షరతుగా క్షమాపణలు చెప్పారు. ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్డిఓ, డి.ఎస్.పి,ఇతర అధికారులు చర్చించి ఆందోళనకారుల డిమాండ్లను ఒప్పుకున్నారు.గుడికి హద్దులు, రహదారి ఏర్పాటు చేసి హిందూ సంఘాల పెద్దలు మరియు ఆలయ నిర్వాహకుల సమక్షంలో ధ్వంసమైన విగ్రహాలను అదే ప్రదేశంలో పునర్నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గాంధీజీకి ఘన నివాళులు

విశాలాంధ్ర -రాజంపేట: దేశానికి స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన వారి త్యాగానికి గుర్తుగా దేశవ్యాప్తంగా జనవరి 30న అమరవీరుల దినోత్సవం (షహీద్ దివాస్) గా జరుపుకుంటారని, ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దార్శనికత కలిగిన గాంధీజీ అణగారిన అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడారని, చరిత్రలో చెరగని ముద్ర వేశారని,శాంతి, అహింస పద్ధతులను ప్రోత్సహించడంలో ప్రపంచ దేశాలపై మహాత్మా గాంధీ విశేష ప్రభావం చూపగలిగిన వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు,పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు,సీనియర్ నాయకులు జీ.వి సుబ్బరాజు, పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు సుహేల్, రామారావు, శంకర్, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి 100 కుటుంబాల చేరిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 32వ డివిజన్ రాజారెడ్డి వీధిలో మంగళవారం తెలుగుదేశం పార్టీలోకి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టిడిపిలోకి చేరగా, వారిని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డప్ప గారి మాధవి లు పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని మహిళలు, యువత కోరుకుంటున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో యువత ముందుండి తెలుగుదేశం పార్టీకి అఖండ విజయమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. మహిళలు తలుచుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో పథకాల ఫలాలు అందరికీ అందిస్తామని ఆ వారు హామీ ఇచ్చారు. ముందుగా ద్వారకా నగర్ నుండి యువత పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ ద్వారా రాజారెడ్డి వీధి చేరుకుని , శ్రీనివాసులు రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

గాంధీ చేసిన సేవలు మరువలేనివి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : జాతిపిత మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలం ఖాన్ పల్లె లక్ష్మీ రెడ్డిలు అన్నారు. మంగళవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ . మహాత్మా గాంధీ భారతదేశంలో స్వాతంత్రం కోసం నడుం బిగించి స్వాతంత్ర పోరాటంలో పాల్గొని బ్రిటిష్ వారిని తరిమికొట్టి దేశానికి స్వాతంత్రం తెచ్చారని తెలిపారు. మహాత్మా గాంధీ చేసిన ప్రతి పని భావితరాలకు గుర్తుండి పోయేలా చేయడం మన కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు జింక శీను, పాలకొండ గుడి మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, 39 వ డివిజన్ సీనియర్ నాయకులు ఇలియాస్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర అలీ, రాయల్ కరిముల్లా, గంగిరెడ్డి పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల నేతలలో 'భూపేష్' భేటీ

తెదేపాలో నూతనోత్సాహం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం టీడీపీ నియోజకవర్గ బాధ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నాయకులు, కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. పార్టీకి ప్రజల నుండి లభిస్తున్న ఆదరాభిమానాలపై చర్చ జరిగింది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రతి కార్యకర్త ప్రజల మధ్యకు వెళ్లాల్సిన ఆవశ్యకతను భూపేష్ నొక్కి వాక్కానించారు.

తెదేపాలో నూతనోత్సాహం : గండికోట, రాజోలి ప్రాజెక్టులకు సంబంధించి భూములు కోల్పోయిన రైతుల పక్షాన భూపేష్ చేపట్టిన పాదయాత్ర కార్యక్రమాలు విజయవంతం కావడంతో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో ఆనందోత్సాహం కనిపిస్తోంది. ప్రజల నుంచి వచ్చిన స్పందన కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ఇదే దూకుడుతో ప్రజల్లోకి మరింత విస్తృతంగా వెళ్లాలని పార్టీ నియోజకవర్గ నాయకత్వం భావిస్తోంది. టీడీపీపై ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా చేరికలు జోరందుకున్నాయని పార్టీ నాయకత్వం విశ్వసిస్తోంది. భూపేష్‌రెడ్డి వ్యవహార శైలి ప్రజలను ఆకర్షిస్తోందని రాజకీయ పరిశీలకులు సైతం వ్యాఖ్యానిస్తుండడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే ఆరు మండలాల పరిధిలో ఏదో ఒక ప్రాంతం నుండి పెద్ద ఎత్తున పార్టీలో చేరే వారి సంఖ్య అధికమైందని వారంటున్నారు.

వైసీపీ పాలనలో ఆడబిడ్డలకు రక్షణ లేదు: టీడీపీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గాలివీడు మండలం, కమలామర్రి గ్రామంలో ఐదు సంవత్సరాల చిన్నారిపై జరిగిన అఘాయిత్యం నా మనసు ను కలిసి వేసిందని ఈ దారుణానికి పాల్పడిన నిందితుని వెంటనే కఠినంగా శిక్షించాలని , ఆడబిడ్డలకు ఈ ప్రభుత్వంలో రక్షణ పూర్తిగా కరువైందని సీఎం జగన్మోహన్ రెడ్డి తెచ్చిన దిశా చట్టం ఏమైందని రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఈ ప్రభుత్వం పై మండిపడ్డారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలు మానవత్వం మంట కలిసి పోయేలా ఒక మానవ మృగం ఒక పసిపాపపై అత్యాచారానికి పాల్పడడం నన్ను దిగ్భ్రాంతికి గురి చేసిందని, అసలు ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు చిన్న పిల్లలకు కూడా రక్షణ పూర్తిగా కరువైందని అసలు ఈ జగన్మోహన్ రెడ్డి ఈయన మంత్రులు మరీ ముఖ్యంగా నోరు చించుకొని మాట్లాడే మహిళా మంత్రులు ఏమయ్యారని ఈ సంఘటనపై మాట్లాడాలని ఆయన ధ్వజమెత్తారు. అసలు రాష్ట్రంలో పసిపిల్లల నుంచి పండు ముసలి వరకు అత్యాచారాలు హత్యలు పరిపాటిగా మారాయని దీనంతటికీ కారణం చట్టాల అమలులో ఉన్న లోపాలేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మాత్రమే హడావిడి చేసే పాలకులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే అశ్లీల సాహిత్యము ,వెబ్సైట్లు, మాదకద్రవ్యాలు వీటన్నింటిని పూర్తిస్థాయిలో నిషేధించాలని డిమాండ్ చేశారు .పై వాటి విషయంలో కఠినంగా వ్యవహరించినట్లయితే నేరాలను అదుపు చేయచ్చని తెలిపారు. అంతేకాక ఈ ఘాతుకానికి పాల్పడిన ఆ దుర్మార్గునికి, ఆ మానవ మృగానికి సత్వరమే శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి శిక్షించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న ముస్లిం మైనారిటీ నాయకులు మహబూబ్ వలీ వేమిరెడ్డి సుబ్బారెడ్డి, వేమిరెడ్డి మోహన్ రెడ్డి ,మూగి శ్రీరాములు, కలాడి వినయ్ కుమార్ రెడ్డి లు కూడా ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు

వైసీపీలో నటించే వారికే నాయకత్వం !

బయట వారి అజమాయషీపై ఆగ్రహం !- నాయకుల అసంతృప్తి పార్టీని కొంప ముంచేనా ?

విశాలాంధ్ర -చెన్నూరు: స్థానిక వైసీపీలో నటించే నాయకులకే నాయకత్వ బాధ్యతలు ఇస్తున్నారన్న చర్చ నిత్యం వినిపిస్తోంది. ఏళ్ల తరబడి జండా మోసిన నాయకులను కార్యకర్తలను పక్కనపెట్టి ఎప్పుడు ఎదురుగా ఉండి నటించే నాయకులకే పార్టీలో అగ్ర తాంబూలం ఇస్తున్నారన్న చర్చ ఎన్నికల దగ్గర పడేకొద్దీ అధికంగా వినిపిస్తోంది. సీనియర్ నేతలంతా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండడం, నటించే నాయకులె పార్టీ కార్యక్రమా ల్లో పాల్గొనడం చూస్తుంటే మండలంలో ఆ పార్టీ మనుగడ సాధించలేదన్న అభిప్రాయం మండల ప్రజల్లో వినిపిస్తోంది. ప్రతిపక్ష నేతల విమర్శలకు అదే రీతిలో కౌంటర్ కూడా ఇవ్వలేకపోతున్నారన్న చర్చ కూడా ఉంది. ఇటీవల ప్రభుత్వ పార్టీ కార్యక్రమాలలో మైనార్టీ నేతలు పాల్గొనక పోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. మా మీద ఒకరి అజమానిసి చేస్తే సహించేది లేదని మైనార్టీనేతలు తెగేసి చెప్పన్నారు. మండలంలో కాపు నేతలు అధిక శాతం మండలంలోని అధిక ఓట్లు కలిగిన ఓ బీసీ సామాజిక వర్గం టిడిపి వైపు ఉండడం ఇవన్నీ వైసిపి పార్టీకి నష్టం చెకూరుస్తాయనె అభిప్రాయం ఉంది. మరి కొంత మంది సీనియర్ నాయకులు టిడిపి వైపు మొగ్గుచూపు తున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికలలో మండల ఇన్చార్జి బాధ్యతలు యువనేతకు అప్పగించి సీనియర్ నాయకులను సమన్వయం చేసుకొని ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచన పార్టీలోని అన్ని వర్గాలు కోరుకుంటున్నాయి. అలా లేనిపక్షంలో పార్టీలో అసంతృప్తి నేతలే వైసిపి కొంప ముంచడం ఖాయమని, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి వీరాభిమానులుగా ఉన్న వారు జగన్ వెంట నడుస్తు న్నారని, ఇప్పుడు అసహనంతో కొన్ని కారణాల వలన వైసీపీని వీడియో అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ మండలంలో వైసిపీకి ఎదురు దెబ్బ తగలక మానదని వైసిపి వారే చర్చించుకోవడం గమనార్హం.

గర్భిణీకి రక్తదానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందు తున్న పావని అనే స్త్రీ కి రక్తం అవసరం అని పేషంట్ కుటుంబ సభ్యులు బ్లడ్ మోటివేటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ ని సంప్రదించారు. అల్లాభక్ష్ అనే యువకుడుచే వెంటనే స్పందించి దీప బ్లడ్ బ్యాంక్ కి నందు ఏ పాజిటివ్ రక్తము దానము హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ జన వికాస్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు నేషనల్ బ్లడ్ ప్రమోటర్ బ్లడ్ మోటివేటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ అందించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు అబుజర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిపై లైంగిక దాడి

మానభంగం ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు: డీఎస్పీ

విశాలాంధ్ర-గాలివీడు: అభం శుభం తెలియని నాలుగేళ్ళ చిన్నారిపై ఓ కామాంధుడు లైంగిక దాడికి పాల్పడటం మండలంలో చర్చనీయాంశంగా మారింది. తమ చిన్నారిని జాగ్రత్తగా చూసుకుంటారని అంగన్వాడీ సెంటర్ లో అప్పజెబితే అంగన్వాడీ వర్కర్ నిర్లక్ష్యంతో తమ బిడ్డ ఓ కామాంధుని చేతిలో లైంగిక దాడికి గురయ్యిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తల్లిదండ్రులు పిర్యాదు మేరకు మంగళవారం రాయచోటి డిఎస్పీ మహబూబ్ బాషా సంఘటనా స్థలాన్ని పరిశీలించి గ్రామస్తులను విచారించారు.ఆయన కథనం మేరకు అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం కమలామర్రి గ్రామం పెద్దపల్లిలో వున్న అంగన్వాడీ కేంద్రంలో రెడ్డప్పరెడ్డి(55) అనే వ్యక్తి నాలుగేళ్ళ చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అంగన్వాడీ ర్వాహకురాలు తాను ఏదో పనిపై బయటకు వెళుతూ అంగన్వాడీ కేంద్రాన్ని చూస్తూ వుండ మని సమీప బంధువైన రెడ్డప్పకు భాధ్యత అప్పజెప్పి వెళ్ళింది. ఇదే అదునుగా భావించిన నిందుతుడు చిన్నారిపై అమానుషంగా లైంగిక దాడికి పాల్పడ్డారన్నారు.ఇదే కేసు విషయమై మంగళ వారం డిఎస్పీ మహబూబ్ బాషా లక్కిరెడ్డిపల్లి సీఐ జీవన్ గంగాధర్ బాబు, గాలివీడు ఎస్సై వెంకట శివకుమార్ తో కలసి సంఘటన స్థలాన్ని పరిశీలించి గ్రామస్తులను విచారించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిందుతునిపై మానభంగం,ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదుచేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు.